₹ 10/-

# సంత్ నిరంకారీ

ఏప్రిల్ 2014 ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక విడిప్రతి వెల రూ.10/-

SANT NIRANKARI APRIL 2014



# SANT NIRANKARI TELUGU
# సంత్ నిరంకారీ

ఆధ్యాత్మిక తెలుగు మాసపత్రిక

APRIL 2014 (వివిధ 12 భాషలలో ముద్రింపబడుతున్నది)

సంపుటి : 16 సంచిక : 4



EDITOR
**Dr. K. GOPALA KRISHNA**

PUBLISHER
**MOHINI AHUJA**

**SANT NIRANKARI MANDAL**
6-2-970, Khairtabad,
Hyderabad - 500 004
Ph : 23317679

**C.L. GULATI**
MEMBER INCHARGE
MAGAZINE DEPARTMENT
Sant Nirankari Mandal
Delhi - 110009
Phone : 011-47660200/224-225
Fax : 47660300
Website : http:www.nirankari.org
E-mail : patrika@nirankari.org
snm@nirankari.com
Helpline : 011-47660360



**DTP & PRINTED AT**
**SRI LAKSHMI GRAPHICS**
Chikkadpally, Hyderabad
Ph: 040-66662976

**Each Copy : Rs. 10/-**

**ANNUAL SUBSCRIPTION**
India / Nepal - Rs. 100/-
THREE YEARS SUBSCRIPTION-Rs.250/-
10 YEARS Rs.600
Asia / Middle East - Rs. 600/-
England : £12 Europe : ε15
America : $20 Canada / Australia $25

**LIFE SUBSCRIPTION (20 Yrs.)**
India / Nepal - Rs. 1000/-
Asia / Middle East - Rs. 8000/-
England : £150 Europe : ε200
America : $250
Canada & Australia $ 300

Single Copy Rs. 10/-


## విషయసూచిక


**సంపాదకీయం**

**మానవత్వ మహనీయునకు స్మృత్యాంజలి** - కె. గోపాల కృష్ణ..4
**శ్రీ గురువచనామృతం** - సద్గురు నిరంకారీ బాబాజీ..6
**మాతృశ్రీ వచనామృతం** - నిరంకారీ రాజమాతాజీ..13

**వ్యాసాలు**

సికింద్రాబాద్ లో బాబా హరదేవ సింగ్‌జీ ప్రవచనం - ఎస్.ఆర్. ప్రజాపతి..15
మనిషి దుస్తులతో కాదు తన ఆలోచన ప్రవర్తన మరియు వ్యవహారం చేత గుర్తింపబడతాడు - వికాస్ అరోడా..17
సాధకుడు - ఎస్.సుదర్శన్..19
జీవించే కళను నేర్పేవారు సద్గురువు - ఎల్. విజయ్‌కుమార్..22
గురు భక్తి - డి. విజయకుమారి..24
నిన్ను నీవు మోసగించుకోవడం లేదు కదా? - కె. ప్రవీణ్ కుమార్..26
గురుసేవ - కాళం రంగారెడ్డి..27
గురుదేవుడు గుండెకు హత్తుకున్నారు - లలితా సుబ్రమణ్యం..29

**భక్తిగీతాలు**

హరిహరరూపా - చిలుక సరితా నిత్యానంద్..31
నీవు మిడిసిపడకురా - నిరంగారీ భక్తులు..32

**వార్తావిశేషాలు**

మినీసంత్ సమాగం - నగరి వెంకటేశ్వరరావ్..33
గురుపూజ దివస్ - వేడుకలు - పి.వి. రావు..34
భీమవరంలో గురుపూజా దివస్ - సాయిప్రసాద్..35
కాకినాడలో విశేష సత్సంగము - పి.వి. రావు..36
పెద ఉప్పళం గ్రామంలో మినీ సమాగము - పి.వి.రావు..38


రచయితల భావాలతో సంపాదకుడు ఏకీభవించడం తప్పనిసరికాదు.

సంపాదకీయం

# మానవత్వ మహనీయునకు స్మృత్యాంజలి
# యుగప్రవర్తకుడు బాబా గురుబచన్ సింగ్‌జీ మహారాజు

**పరహిత సరసిధర్మ్ నహీ భాయి పరపీడా సమ నహి అధమాయి.** – *సంత్ తులసీ దాసు*

**పరోపకారాయ పుణ్యాయ పరపీడన పాపాయ – వేదోక్తి**

యుగముల ప్రారంభమున 'మను' రుషి 'మనుర్భవ' మనిషిగ జీవించు అంటూ ఆనాటి మానవులకు మరియు అన్నియుగాల మానవులకు ప్రబోధం ద్వారా సందేశమిచ్చాడు. సర్వం ఖల్విదంబ్రహ్మన్' సకల సృష్టిని, సర్వమానవులను ఏకేశ్వర నిరాకార పరబ్రహ్మ పరంపిత సృష్టించాడు. సృష్టికర్తకు జాతి కులం, మతం, వర్ణం – వర్గం లేనప్పుడు – తన సంతానానికి ఎందుకు యీ బేధ–భావాలు మరియు తేడాలు. ఈ యధార్ధాన్ని విస్మరించి మానవులు అజ్ఞానాంధకారములో చరిస్తూ సాటిమానవులను దేశ, ప్రాంత, భాషా, మతము నాగరికత, ఆహారపానీయ వస్త్రధారణ, జీవన విధానాన్ని బట్టి పరాయివారుగా భావించి మారణహోమాన్ని సృష్టిస్తున్నారు. మానవత్వానికి ప్రతిరూపాలైన ప్రేమ, దయ, కరుణ, అహింస, సహనము, శాంతి, సమదృష్టి సమానత్వం మొదలగు మానవీయగుణాలను మంటగలుపుతున్నారు. ఇటువంటి తరుణంలో గీతాచార్యుడు నుడివినట్లు **యధాయధాహి ధర్మస్య గ్లానిర్భవతి భారత, అభ్యుత్థాన మధర్మస్య తదాత్మానం సృజామ్యహం** ధర్మం కుంటుపడినప్పుడు, అధర్మము ప్రజ్వరిల్లినపుడు, నేను స్వయంగా ఉద్భవించి ధర్మసంస్థాపన చేస్తానని శ్రీకృష్ణుడు అభయమిచ్చిన విధంగా నిరంకారి బాబా గురుబచన్‌సింగ్‌జీ మహారాజ్ 1962 నుంచి 24 ఏప్రిల్ 1980 వరకు దివ్యబ్రహ్మ జ్ఞానాన్ని జిజ్ఞాసులకు, ప్రభుప్రేమికులకు ప్రసాదించి, మానవుల మనసులో జన్మజన్మాంతరాలనుంచి నెలకొని యున్న అజ్ఞానాంధకారాన్ని తొలగించి అఖండంగా, ఆది మధ్యాంతరహితంగా, నిర్గుణ నిరాకారంగా, దేశ–కాల–పరిస్థితులకు అతీతంగా, సర్వవ్యాపకంగా, సర్వఘంటాలలో అండపిండ బ్రహ్మాండాలలో పరంజ్యోతిగా వెలుగుతున్న పరాతత్వంతో జీవాత్మకు నిజధామాన్ని, నిజస్వరూపాన్ని అవగతం – అనుసంధానం చేయించి, జీవాత్మకు, జన్మ పరంపరలనుంచి ముక్తిని ప్రసాదించి మానవులలో మానవత్వ విలువలను పరిఢవిల్ల జేసి సహనముతో శాంతియుత సహజీవనం జీవించేలా చేసి వసుధైక కుటుంబంగా మానవులను మలచారు. ఈ సుందరమైన ఉద్యమం అమెరికా, కెనడా, ఆస్ట్రేలియా, యూరోప్, జర్మనీ జపాన్ మొదలగుదేశాలలో వ్యాపించింది. ఈ మానవత్వ సత్యసందేశాన్ని సహించలేక మానవత్వ విరోధులు బాబాగురుబచన్ సింగ్ గారిని మూడుసార్లు హత్యాప్రయత్నం చేసి, చివరకు నాల్గవసారి ఇద్దరు హంతకులను పంపి వారి ఆశీర్వాదం పొంది ఈ ఘాతుకము 24 ఏప్రిల్ 1980 రాత్రి 10 – 40 గంటలకు మానవతా మసీహా (బాబా గురుబచన్ సింగ్‌జీ మహారాజు) మానవత్వాన్ని హత్య చేశారు. ఈ మానవతావాది బాబా గురుబచన్ సింగ్‌జీ మహారాజు

సజీవ బోధకుడిగా బోధించినవి అనుష్ఠానం చేయించినవి.

1. పరమాత్మసాక్షాత్కారం సమయపు సద్గురువు వలనే సాధ్యం.
2. బ్రహ్మజ్ఞానం చేతనే జీవన సమస్యలు తీరతాయి.
3. సామాజిక కులాంతర వివాహాలు. వరకట్న నిషేదం, మధ్యపాన మత్తు మందులసేవన నిషేదం.
4. సహపంక్తి భోజనం
5. సేవాదళం భక్తుల చేత వరదబాధితుల, భూకంప సునామీపీడితుల సహాయ చర్యలు.
6. వైద్య విద్యాసదుపాయాలు
7. స్త్రీ సంక్షేమ కార్యక్రమాలు
8. (మతం) ధర్మం మానవులను కలుపుతుంది విడదీయదు.
9. వసుదైక కుటుంబ స్థాపన
10. నేను కేవలం మానవుడను - మానవత్వమే నాధర్మము

ఈ మానవత్వపు విలువలను ఏకత్వంతో నేటి సద్గురువు యుగద్రష్ట బాబా హరదేవ సింగ్‌జీ మహారాజు గారు పునరుద్ధరించుతూ, బాబా గురుబచన్ సింగ్ గారి ఆశయాలను పూర్తిచేస్తున్నారు. పరిపూర్ణ గురుశిష్యులమైన మనమందరము బాబా గురుబచన్ సింగ్ గారికి స్మృత్యాంజలి ఘటిస్తూ లక్ష్య సాధనకై యిలాగే ముందుకు కొనసాగుదాము.

- కె. గోపాలకృష్ణ

**సద్గురు బాబాశ్రీహరదేవ సింగ్‌జీ మహారాజుగారి ప్రవచనము ప్రతి బుధవారము మరియు గురువారము ఉదయం 6 గంటల నుంచి 6.30 గంటల వరకు జీ (హిందీ) టీ.వి. లో ప్రసారము అవుతుంది. దయచేసి మీరు చూస్తూ ఇతరులకు చూసి, వినేలాగా ప్రేరణ ఇవ్వగలరు.**

**- సి.యల్. గులాటీ, సచివ్, స.ని.మ.**

గురుపూజాదివసం 23 ఫిబ్రవరీ 2014 నాడు డా.కె.గోపాలకృష్ణ మరియు శ్రీమతి లలిత - మిర్యాలగూడా - సూర్యాపేట, శ్రీ ఎన్. ప్రభాకరరెడ్డి - నిజామాబాద్ శ్రీ ఆర్.కె. దుబే మరియు సూర్యచంద్రరావు కడప మరియు శ్రీమతి కమలా అరోడా అధ్యక్షతన జూబ్లీహిల్స్ సం.ని.స. భవన్‌లో గురుపీఠం నుంచి ఆశీర్వాదం, సికింద్రాబాద్ హాకి మైదాన పరిసరాల పరిశుభ్రత మరియు వృక్షారోహణ చేయబడింది. పైన పేర్కొన్న భక్తులు వెళ్లి గురుపూజా విశేష వివరాలు, గురునిసందేశం, మహోపకారం, గురుని రుణం తీర్చే విధానం తెలియజేశారు.

# శ్రీ గురువచనామృతం

-సద్గురు బాబాజీ

**24 నవంబరు, 2013 (ఆదివారం) నాడు 66వ వార్షిక సంత్‌సమాగపు శుభసందర్భాన సమావేశమైన లక్షల మంది జనసమూహాన్ని ఉద్దేశించి సద్గురుబాబా హరదేవసింగ్‌జీ మహారాజు గారు ఈ విధంగా ప్రవచించారు.**

సాధు సజ్జనులారా ప్రేమతో అనండి - ధన్ నిరంకార్ జీ.

సాధువులారా 66వ సంత్‌సమాగం రెండవ రోజుగూడా సంతోష వాతావరణం చూసాము. మీరందరు భక్తి, శ్రద్ధ, ప్రేమ భావంతో వుంటూ లక్షలసంఖ్యలో ఉపస్థితులై యున్నారు. ఇచ్చట హృదయాలలో ప్రేమ తరంగాలు నెలకొని వున్నాయి. సమస్తలోకులకై శుభాకాంక్షలు తెలుపుచున్నారు భక్తుల హృదయాలలో చిరకాలము నుంచి ఈ భావాలు వున్నాయి. ప్రతియొక్క మానవుని సౌభాగ్యము కోరుతున్నారు. నేటికి వారి మేలే కోరుచున్నారు. చెడుమార్గం వదలి, అందరి మేలే తలంచడం, మేలే చెయ్యటం యుగ యుగాల నుంచి భక్తులే చేస్తూ వస్తున్నారు. నేడూ మీరందరు కలసికూర్చొని ఒకే కంఠంతో లోకానికి ఈ సందేశం ఇస్తున్నారు. భిన్న భిన్న ప్రాంతాల నుంచి, పలుభాషలలో ప్రదర్శించారు. పిలుపు ఒక్కటే. సందేశం ఒక్కటే. సర్వదా ఒకటై వుంది. ప్రవక్తలు, గురువులు, ఋషులు, మహాపురుషుల రూపం మారినప్పటికి సందేశం మారలేదు. శతాబ్దాలు, యుగాలు మారినను నిస్సందేహముగా Universal Truth (సార్వభౌమిక సత్యము) మారలేదు. సత్యము కాలముతో మారదు, ఆస్థానము నుండి మారదు. కారణం నశ్వర భౌతికంకాదు. లౌకిక వస్తువులు క్షణభంగురాలు. అవి తరగిపోతాయి. శాశ్వతంగా వుండవు. ఒక స్థానములో వున్నది వేరేస్థానంలో వుండదు. ఇంకోరకంగా వుంటుంది. సమయముతోపాటు మార్పు చెందుతుంది. ఇవి లౌకిక ప్రవృత్తులు ఇక్కడ చర్చించే సత్యము సర్వకాలము, అన్ని దేశాలకు, సర్వమానవులకు వర్తిస్తుంది. ఆ సత్యాన్నే పునరావృతం చేయబడుతుంది.

మీరు విన్న సుందరమైన వాక్కులు యి వైపు ప్రేరితం చేస్తున్నాయి. ఏ భాషలో చెప్పినను, ముగ్ధ చిన్నారి చిలుకపలుకలతో



చెప్పినది మీరు విన్నారు. వాక్కు చిలుకపలుకు, కాని సందేశం దృఢమైనది. అధిక వయసువారు కూడా జీవితాంతం అర్థం చేసుకోలేని సందేశం. లోకులు వినాశకర మార్గం వదలటంలేదు. జీవితలక్ష్యాన్ని పొందటంలేదు.

**మార్గాలలో మనము కలిసాము, దారులే దిక్కైనవి.**

**నీవు నీ ఇంటికి వెళ్ళలేదు, మేము మా ఇంటికి వెళ్ళలేదు.**

వారు అలా దారిలోనే వుండిపోతారు. వారికి గమ్యం లభించదు. గమ్యాన్ని చేరడానికి దేవుడు యీవుత్తమ జన్మము ప్రసాదించాడు. కానిమనము మార్గములోనే చిక్కుకుంటాము. గమ్యం చేరేప్రయత్నం చేయము ఇలాగే మిగిలిపోతాము. మహాపురుషులు సంతులు ఉపకారం చేశారు. గమ్యం చూపటమే కాదు, గమ్యానికి చేర్చారు కూడా. ఈ సత్యాన్ని భగవంతుని సాక్షాత్ ఎదురుగా చూపారు. అప్పుడు జన్మ జన్మలనుంచి విడిపోయి దూరమైన ప్రియతమ పరమాత్మను కలిసి నర్తిస్తూ జీవాత్మ బ్రహ్మానందభరితమైనది. మానవ దేహము ధరించిన జీవాత్మ ఈలోకంలోకి వచ్చి ధన్యమైంది. ఈ ప్రకారంగా ఈ మహాపురుషులు, సంతులు, భక్తులు ఈ సందేశం, సంకేతం, ప్రేరణ దీని గురించే ఇస్తున్నారు. లోకంలోని ప్రలోభాలు యివ్వడంలేదు. కనికట్టు, చమత్కారాలు చూపటం లేదు. భోగ భాగ్యాల ఆశ చూపలేదు. కేవలం ఈ దైవంతో అనుసంధానము కావాలని ప్రేరణ. ప్రభునికలసి హృదయంలో ప్రేమను నింపుకొని, ప్రేమతో వ్యవహరించాలని స్ఫూర్తి కలిగిస్తున్నారు, మానవులను ఆదరించాలని, మానవులలో హరిని చూడాలని, అందరు మనవారే అనే భావం కలిగి వుండాలని, ఎవరినీ పరాయి వారుగా భావించొద్దని, ఎవరు శత్రువులు కారని సందేశమిస్తున్నారు. ఈ ప్రభుప్రేమని హృదయంలో, రోమరోమంలో నింపుకోవాలి. కవిఇలా చెప్పాడు:–

**మాకు తెలపవొద్దు యీ సిరులు – సంపదలు**
**మేము ప్రేమ పిపాసులము, మాకు ప్రేమ కావాలి**

సిరి సంపదలపై మరులు పెంచుకొన్నావు వాటికై పరుగులిడు చున్నావు. ఈ పరుగులో, జీవితంలో సత్యం, ప్రేమ అనేవి లేశమాత్రమైన లేకుండా పరిగెడుతున్నావు.

ఈ సమాగం ముఖ్య ధ్యేయం Human Values (మానవీయ గుణములు) అవే మానవునికి విలువనిస్తాయి. అవి సన్నగిల్లి పోతున్నాయి, అంతర్ధాన మవుతున్నాయి. మహాపురుషులు చెప్పేది ప్రేమకి, సత్యానికి, మానవత్వానికి విలువనిస్తే నీవిలువ ఇహము పరములో కూడా పెరుగుతుంది. You will be valued if you value the human values (నీవు మానవీయ గుణాలు అలవరుచుకుంటే నీ విలువ పెరుగుతుంది). It was said God has made so many images but how this human being is Living his life. Less of Love, Compassion, and Tolerance. Just few days back and yesterday we celebrated and dedicated what was announced by United Nations, 16th November as an international day for Tolerance where is tolerance left, where is compassion left. So much greed, so much selfishness narrow minded people are living in this world. So we are talking about values that saints and various prophets since time immortal have given. This message to the whole of mankind not for perticular class of people or people belonging to a perticular cast creed or culture this universal message for the whole of man kind. అర్థం: భగవంతుడు ఎన్నోప్రతిరూపాలు సృష్టించాడు. మానవుడు ప్రేమ, కరుణ, సహనంలేకుండా జీవిస్తున్నాడు. కొన్నిరోజుల క్రితము మరియు ఐక్యరాజ్య సమితి 16 నవంబర్ అంతరాష్ట్రీయ సహనశీల దివసంగా ప్రకటించగా మనము దానికి క్రియాశీలమై సమర్పితులమయ్యాము. సహనశీలత ఎక్కడుంది. ఎంతో పెరుగుతున్న స్వార్థం, సంకీర్ణత మనసులవారు యీలోకంలో వున్నారు, మానవవిలువలు గురించి చర్చించుకుంటున్నాము. సంతులు విభిన్న ప్రవక్తలు ప్రాచీన కాలమునుంచి మానవులందరికి ఈ సందేశమే యిచ్చారు. ఈ సందేశం ఏ ఒక్కజాతి, సంప్రదాయం, నాగరికత కొరకు గాదు. సర్వమానవులకు సార్వభౌమిక సత్యసందేశం యిచ్చారు. భువి స్వర్గం, లేదా నరకం

అవటానికి మానవులే కారణం.

If we feel that this world has become a hell or we which for a heavenly atmosphere in this world. It will be possible only through human beings, we do not expect that animals will make this world a hell or they can make it heaven, it all depends upon human beings. If they are enlightened, if they are noble, if they have Love and compassion, considerations for others in their hearts, they will live such a life that will make this earth a heaven.

(నేడు లోకం నరకప్రాయంగా కనిపిస్తుంది. మనం దీన్ని స్వర్గమయం చేయాలంటే మనిషే కారణం, జంతువులు లోకాన్ని నరకం లేదా స్వర్గం చేయలేవు. ఇదంతా మనిషిపైనే ఆధారపడినది. మనుషులు బుద్ధిమంతులైతే వారు నీతిమంతులైతే వారిలో ప్రేమ, కరుణ వుంటే, వారి హృదయాల్లో పరుల పట్ల హితభావముంటే భువి సుందరమైన స్వర్గం అవుతుంది) ఈ విధంగా మహాపురుషులు, సంతులు భక్తులు జగతిలోని మానవుల్లా వుండాలని కోరారు. ఈ ప్రేరణ యిచ్చారు. 'ఈ సందేశం జంతువులకు కాదు పశుప్రవృత్తిగల మానవులకు మాత్రమే. మానవులు పశుత్వం విడనాడాలి. మానవత్వంతో వుండాలి దీన్ని ఏ ఆవుకి, గుఱ్ఱానికి, లేక గాడిదకు చెప్పటం లేదు. మానవులలో గాడిద స్వభావాన్ని తొలగించాలని చెప్పబడుతుంది. మనం మానవులమై వుంటూ అంతటా కాటేస్తున్నామో, యీ విషత్వాన్ని తొలగించాలని మానవులకే చెప్పబడుతుంది. దీన్ని సర్పానికి చెప్పటంలేదు. సర్పమా నీవు నీవిషాన్ని లోపలి నుంచి తీసెయ్యమని చెప్పటంలేదు. ఈ సందేశం సకల జంతువులకు, పశుపక్ష్యాదులకు కాదు, ఇది మానవులకే యియ్యబడుతుంది. హాస్యాస్పదమేమనగా మానవుడే సంస్కరించుకోవటం లేదు. అతడు తాను పట్టిన కుందేలుకి మూడేకాళ్లంటూ, అట్టి స్వభావంతో, అట్టి ప్రవృత్తితో లోకంలో చరిస్తున్నాడు. లోభం దురాశతో, గర్వంతో కూడిన చలాకీతనంతో ప్రవర్తిస్తున్నాడు. ఒక మనిషి పట్టుబడ్డాడు. అతన్ని కోర్టులో ప్రవేశపెట్టారు. ఎదురుగా జడ్జిగారు అడిగారు – you have stolen money from this man and that person says no my Lord, I have not stolen money from him, he gave it to me when I pointed the gun towards him. (నీవు యీమనిషి డబ్బుని దొంగిలించావా అని న్యాయాధీశుడు అడుగగా నేరస్తుడు లేదు అన్నాడు. జడ్జిగారూ నేను ఇతని డబ్బుని దొంగిలించలేదు. నేను అతనివైపు తుపాకి ఎత్తిపెట్టగానే అతడు నాకు డబ్బు ఇచ్చాడు) ఈ విధంగా మానవుడు చలాకీ చాతుర్యం చేస్తూ చివరికి ఫలితం అనుభవిస్తున్నాడు. మన ఒక్కొక్క క్షణం, శ్వాస సద్వినియోగం చేసుకోవాలని జీవితం సార్థకం చేసుకోవాలని, మనము చాతుర్యము, వంచన, అహంకారం, ద్వేషం, వైరము, అసూయ, అసహనము మొదలగునవి తొలగించుకొని, భవ్యంగా వుండాలని మహాపురుషులు, సంతులు కోరుచున్నారు. శీతలత్వ వాతావరణం, సుగంధభరిత నైజము, అందమైన



స్వభావంతో జీవించాలని మహాపురుషుల ఆకాంక్షలు, అభిప్రాయాలు వెలిబుచ్చుతున్నారు.

**“సంపదలు మరియు వైభవాలు గురించి చర్చిస్తున్నావు. వీటిప్రాప్తికై పరిగెత్తుచున్నావు. ఎక్కడైనా సత్యానికి ప్రేమకై మానవవిలువలకై తావేలేకుండా పోయింది. జీవితంలో విలువైన మానవత్వ విలువలు తరిగిపోతున్నాయి. మహాపురుషులు చెప్పేది, మానవ ప్రేమని, సత్యాన్ని, మానవత్వవిలువలను నీవు చేపట్టినట్లైతే అప్పుడే నీ విలువ ఇహ–పరలోకాలలో స్థిరంగా వుంటుంది.”**

నేడు మీరందరు ఇక్కడ కూర్చొని యీ విషయాలకు ప్రాముఖ్యతనిస్తున్నారు. వీటినిదృఢ పరుస్తున్నారు. మీరు వేలమైళ్ళు ప్రయాణం చేసి ఏ ప్రాంతాలనుంచి వచ్చినను ఏదేశం నుంచి వచ్చినను యీ మానవీయ విలువలను పరిఢవిల్లడానికి, మానవత్వాన్ని పునః స్థాపించడానికి నిజాయితి జీవనం జీవించటానికి, ప్రేరణయిస్తున్నారు. మీరు గూడా గృహస్తులే, ఒక చోట కూర్చుంటే ఆకాశం నుంచి మీకు సంపాదన రాలిపడుతుందని కాదు. కష్టపడి, శ్రమించి చెమటోడ్చి సంపాదిస్తున్నారు, మీకు ఎన్నో బాధ్యతలు వున్నాయి. కుటుంబాలలో ఎన్నో సమస్యలున్నాయి. అయినప్పటికి మీలోని పరోపకార హృదయంతో చేస్తున్నది భక్తి యిదే ఈ కారణం చేత వేలమైళ్ళు ప్రయాణించి యిచ్చటకు చేరారు. మానవత్వంపట్ల మీ హృదయాలలో వ్యధవున్నది, సంతుమహాత్ములు మానవులు బాధలు పడటంచూసి పెడముఖం పెట్టలేదు, వారు సదా బాధితుల పీడను తొలగించే ప్రయత్నంచేశారు. మానవుడు అజ్ఞానం వల్ల దుఃఖం అనుభవిస్తున్నాడు, భ్రమల వలన అనుభవిస్తున్నాడు, కాని అతడు తన బాధని తెలుసుకోవటం లేదు. అతడికి బోధపడలేదు, మహాపురుషులు, సంతు జనులు యీ పీడని అర్థం చేసుకోగలరు. అందువలనే ఈ పీడను విరగడ చేయడానికి వారి సహకారం అందిస్తున్నారు. ఈ సేవలు చేస్తున్నారు. ఈ ప్రకాశాన్ని స్థాపిస్తున్నారు. వెలుగు నింపుతున్నారు. అప్పుడు మానవుడు యీపీడను తొలగించుకుంటాడు.

భక్తుల హృదయంలో పరోపకార భావముంటుంది లేనిచో ఇచ్చి పుచ్చుకుంటే భక్తుడవుతాడా? అట్టిభావనుంటే ఎప్పుడో వైదొలగేవాడు. వైర విరోధాలను ఎదుర్కొనేవాడు కాదు, భక్తులు, గురువులు, ఋషులు, ప్రవక్తలు కూడా లోకుల హింసలనుంచి తప్పించుకునే వారు, మనకేం సంబంధం అనుకునేవారు, మనమైతే లక్ష్యాన్ని సాధించాము అనుకునేవారు కాని అలా జరగలేదు వారు, ఎన్నో బలిదానాలు చేశారు. ఎన్నోత్యాగాలు చేశారు. మానవుల పంతానికై, మానవోద్ధరణకై మానవులందరు ఈలక్ష్యాన్ని చేరుకోవాలని, వారు జీవించిఉన్నపుడు, వారి మనసులలో వ్యధ–బాధ వుండటంవల్ల పరోపకారం చేస్తూ వస్తున్నారు నేడూ మీరు ఆ పరోపకార భావనతో వున్నారు.

మీరందరూ ప్రతిస్థానానికి వెళ్ళి మానవులకు Materialism (పదార్థవాదము) కంటే ఇంకొక మహత్తరమైన జీవనం ఉందని, ఈ జీవిత విషయాల కతీతంగా వ్యవహరించాలి. ఇచ్చుటే పరిమితం కావొద్దు.






జీవితంలో అన్ని వస్తువులు అవసరమే. జీవిత నిర్వాహణ అవసరమే. ప్రగతి పథంలో సాగిపోవాలి. సఫలతకై కృషి చేసాడు. To be successful as has been said no dought, we workhard to attain successful at the sametime we should workhard to be man of values. We want to become man of success in various, fields, we want to be successful, so we have to always think of that aspect by which we are considered as truely successful person. Even if we achieve world but if we lose our soul, what have we gain. Worthly achievements, no dought, are important and saints never said that you don't achieve these but they pointed out towards important factor that do not lose those values and do not lose humanity, humanity is the fore most. (సఫలత పొందటానికి మనము కఠిన పరిశ్రమ చేస్తాము. వాటి విలువల కొరకు కఠిన ప్రయాస చేస్తాము. అప్పుడే సఫలత వ్యక్తులం అవుతాము. మనం లౌకికం పొందికూడా ఆత్మను తెలుసుకోకపోతే ఏం పొందాము? సంసారిక వస్తువులు పొందొద్దని సంతులు ఎప్పుడూ చెప్పలేదు. వాటితో పాటు బహుమూల్యమైన మానవత్వం, మానవత్వవిలువలు విడువగూడదు అని చెపుతున్నారు). నేడు మహాపురుషులు, సంతులు యీ మా పిలుపునే, యీ సందేశాన్నే యిస్తున్నారు. భౌతిక ప్రగతి సాధించు, శుభాకాంక్షలు, మన జీవితవిలువలు మానవత్వంపై వుండాలి. మానవత్వాన్ని ఎన్నడు విడనాడకూడదు. మానవత్వంతో భౌతిక సంపదలు ప్రగతి సాధించాలి. మానవత్వాన్ని సాధించక పోతే అన్నీ శూన్యమే అవుతాయి, అందువలన మహాపురుషులు, సంతులు వక్కాణించేది మీలో సద్భావాలు, సత్యాన్ని, సద్గుణాలు నింపుకోవాలి. అప్పుడే మీరు పూర్ణులౌతారు, అప్పుడే నీవు యీలోకం నుంచి సార్ధకంగా నిష్క్రమించ గలుగుదువు. లేనిచో ఒట్టి చేతులతోనే వెళ్ళాల్సి వుంటుంది. ప్రపంచ వస్తువులు ఉన్నను ఖాళీ చేతులతో వెళతారు. అయితే అతనివెంట పోజాలవు. శరీరం యిక్కడే పడి వుంటుంది. ఒకకవి చెప్పాడు **'గుర్తుంచుకో పాడెలో జేబుండదు'. శరీరం యిక్కడే వుంటే శరీరానికి సంబంధించిన వస్తువులు ఎలా వెళతాయి. బంధు బలగాలు, మేడలు మిద్దెలు ఎలా వెళతాయి, అందుచేతనే ఖాళీగా వెళతారు. ఏమి తీసుకొని జగతికి వచ్చావు. ఏమి తీసుకెళతావు. పిడికిలి బిగించి జగతికొచ్చావు – చేతులు చాపి వెళతావు.**

ఇక్కడ చెప్పేది ఖాళీగా వెళ్ళొద్దు, పుష్కలంగా వుంటూ పోవాలి. అట్టి సంపదని సంపాదించాలి. అట్టివస్తువుని పొందాలి. లోకం నుంచి తృప్తిగా వెళ్లాలి. మానవదేహ యాత్రని సాగించి సమృద్ధిగా వెళ్ళాలి ఖాళీగా వెళ్ళొద్దు. ఈ సమయం బహువిలువైనది, దీన్ని వృధాగా గడపకూడదు. అమూల్య అవకాశము. అశ్రద్ధ చేయొద్దు. అలాచేస్తే చాలా హాని కలుగుతుంది. దీన్ని పక్కన పెడితే పరితపించుతావు. నీ చేతికి రాదు, ఓ మానవా యికనైనా మేలుకో. జాగ్రత్తపడు, నీవిలువ పెంచుకో, కబీరు తనవిలువ పెంచుకున్నాడు. భక్తులందరు పెంచుకున్నారు. వారు యీ స్థానము చేరుకున్నారంటే లౌకిక సాధనాలు, పేరు ప్రఖ్యాతుల వల్లకాదు వారు చేరుకున్నది అమూల్యజ్ఞానం మానవత్వం మానవీయ గుణాలవల్ల, మనము కూడా అటువంటి గమ్యాన్ని సాధించాలి. అలాగే ఉన్నతి పొందాలి. ప్రతిమానవునికి మహాపురుషులు, భక్తులు యీ ఒకే ప్రేరణ కల్గిస్తున్నారు. మానవాళి వైపు ఉత్సాహం కలిగివుండు.

అజ్ఞాన నిద్రనుంచి మేలుకో నిర్లక్ష్యం చేయకు. జాగృతిపొందు, కళ్ళుతెరువు, సత్యాన్ని సాధించు. జీవితంలో సత్యమార్గాన నడువు ప్రభుని ఆధారం చేసుకో. నీకీర్తి పెరగాలి. లోకానికి ఆదర్శవంతుడివి అవ్వాలి. ఈవిధంగా జీవన యాత్ర ముగించు.

లోకంలో ఎన్నో అకృత్యాలు జరుగుచున్నవనేది నిజమే. మనం ఏమిచెయ్యలేము. దాసుడు తరచుగా చెప్పేది లోకంలో ఎన్నో కంటకాలు (ముళ్ళు) వ్యాపించివున్నాయి. ఎన్ని ముళ్ళని ఏరుతావు? అన్ని ముళ్ళని తొలగించక పోతే నీవు దృఢమైన అడుగున్న పాదరక్షలు (చెప్పులు) తొడుక్కో. ముళ్ళు వున్నప్పటికి వాటి పైనుంచి సురక్షితంగా వెళ్లగలుగుదువు, మహాపురుషులు, సంతులు మానవులకు జీవితం గడిపేవిధానం చెపుతారు. కొంతసమయం ముందు మీరు విన్నారు. Team of Doctors has come from abroad, and they are treating somany people, who are suffering from certain ailments and you have listened the words of wisdom which were conveyed from this team, that we should make the best use of the present time, present moment we should live the present movements to the fullest.

An example came to mind, that a person was in his house and out side the front door his wife was shouting and outside the backdoor his pet dog was barking and his friend was with him and he said, friend which door will you prefer to open first. That person said obviously the back door, I will let the dog in because the moment he will enter start barking and he will just try to lick me and try to lift me. I want to enjoy that movement, and if I open the front door first and let my wife inside then next 30 minuts there will be bla bla bla bla and I will be deprived of that happiness which I will get from the dog, my pet. (డాక్టర్ల బృందం విదేశాల నుంచి వచ్చింది. వారు చాలా మందికి, చాలాజబ్బులకి చికిత్స చేశారు. మీరు వారి వివేకవంతమైన వాక్కులు విన్నారు. వారు చెప్పినది, మనం మన వర్తమాన సమయాన్ని క్షణాలని సద్వినియోగ పరచుకోవాలి. వర్తమాన ఘడియలను సంపూర్ణంగా సార్థకం చేసుకోవాలని అన్నారు.

ఒక ఉదాహరణము నా మనసులో మెదిలింది. ఒక వ్యక్తి వారి ఇంట్లో వుండెను, అప్పుడు ఇంటిముందున్న తలుపుముందు తన భార్య పెద్దగా అరుస్తుంది. ఇంటి వెనుక తలుపు ముందు అతని పెంపుడు కుక్క మొరుగుచుండెను. అతని ఇంట్లోనే తనతో వున్న తన స్నేహితుడు తనను అడిగాడు, మిత్రుడా ఏ దరవాజ ముందు నీవు తెరవటానికి యిష్టపడతావు?



ఆవ్యక్తి అన్నాడు. వెనుకవున్న తలుపు తెరుస్తాను, పెంపుడుకుక్కని మొదట ఇంట్లోకి రానిస్తాను. కారణం అదిరాగానే కొంచెంసేపు మొరిగి తరువాత నన్ను నాకి పైకి లేపుతుంది నేను ఆక్షణపు ఆనందం పొందాలను కుంటాను. నేను మొదటే ముందున్న తలుపు తెరిచి నాభార్యను లోనికి రానిస్తే 30 నిముషాల వరకు బ్లా బ్లా బ్లా బ్లా అంటుంది. నా కుక్క నుంచి పొందిన ఆనందం పొందలేక వుంటాను అని అన్నాడు.) చెప్పే భావం ఒక్కొక్క క్షణం ఈవిధంగా ఉపయోగించుకోవాలి. అప్పుడే జీవితం సంతోషం, ఆనందాన్ని కల్గిస్తుంది. జీవితంలో ప్రతిక్షణం వరాలు నింపుకోవాలి. అలా కానిచో చివరి దశలో మృత్యువు ఒక శ్వాసని గూడా వదలదు. ప్రతి శ్వాసని సార్ధకం చేసుకోండి. వైర విరోధాలను విడవండి. చిన్న చిన్న విషయాలను పట్టించుకొని అమూల్య సమయాన్ని వదలుకోవద్దు. మనసమయం నష్టపరచుకోవద్దు. ఏమి Productive (ఉత్పాదన) వుండదు. దాని వల్లఏమి ప్రయోజనంవుండదు. ఎవరు సమీపానికి రారు. అందరూ దూరమౌతారు, ఈ అమూల్యమైన ఘడియలు వృధా చేస్తున్నాము. ఈ అమూల్యఘడియలు చేయి జారిపోతే మరల రావు. తరువాత అవి ఎక్కడికి వెళ్ళాయి, కనిపించుట లేదని పశ్చాత్తాప పడతాము, జీవిత విలువలు మాయమవుతాయి. ఒక వ్యక్తి లోకం నుంచి వెళ్ళిపోయాక అతని స్థానం ఎవరు నింపలేరు, అందుచేత ఒక్కొక్క శ్వాసకి, ఒక్కొక్క వ్యక్తికి విలువనివ్వాలి. ప్రతి శ్వాస, క్షణము సార్ధకం చేసుకోవాలి. లేనిచో క్షణాలు గడచిపోతుంటాయి.

సమయం తన గమనంతో గడిచిపోతుంది. దీన్ని ఆపలేము. నిలుపలేము దీనికి విలువయిస్తే యిది మన విలువ పెంచుతుంది. విలువ యియ్యక పోతే మనకి విలువ వుండదు. ఈ ప్రభు పరమాత్మకి నష్టం లేదు లాభంలేదు, నిర్మాణం విధ్వంసం మనకు మాత్రమే. మనము వివేకవంతులం కావాలి ఇట్టి wisdom (వివేకం) కలగాలి.మనం నష్టపోవద్దు. ఇతరులకు హానికల్గించొద్దు. మనం ఉద్ధరించుకోవాలి. ఇతరులను ఉద్ధరించాలి. ఈ ప్రభుని అండగా, ఆధారంగా చేసుకొని మన జీవన యాత్ర ముగించాలి. ఇతడే సత్యమైన ఆధారము, ఇతడే పరిపూర్ణుడు, ఈ పరిపూర్ణునితోని మనము యోగమై వుండాలి. ఈ సత్యంతో సంబంధం కలపాలి. ఈ సత్యపరంజ్యోతిని ప్రతిమానవునిలో చూడాలి. ఇతని గుణకీర్తన చేయాలి. ఇతని మహిమనే పాడాలి. ఇతనితో వుంటూ సకల లోకుల హితాన్ని కోరాలి. మనకొరకు శక్తిని కోరాలి. అట్టి సుందరమైన జీవనం జీవించడానికి, మనశ్వాసలను ఇతనికి సమర్పించటానికి కోరాలి. ఎందుకనగా ఇతడు ఆదినుంచి వున్నాడు, ఇతడే శాశ్వతముగా వుండేవాడు.

ఆది మధ్యనుంచి అంతం వరకు శాశ్వితుడు నిరంకారుడు. ఇతడే శాశ్వతంగా వుండెను, వున్నాడు, వుంటాడు. సమస్త సృష్టికి, లోకాలకి ప్రపంచానికి, మనందరికి సత్యమే ఆధారము. ఇతని వలనే సంపూర్ణ బ్రహ్మాండము వ్యక్తమైనది. లోకం ఎవరికి ఎవరు ఆధారంగా వుండరు. ఒకకవిచెప్పినట్లు –

**మన జీవితమంతా ఎవరు తోడుగా నిలుస్తారు**
**పాడె మోసినపుడు కూడా జనులు భుజాలు మారుస్తారు.**

ఈవిధంగా పరమాత్ముడే శాశ్వతము. లౌకిక దృష్ట్యా ఎవరైనా Individual (వ్యక్తి) మనకు అండగా ఉన్నాడంటె అది భగవంతుని వలనే. అందుచేత ఈ ప్రభువుకి ప్రాథమికత యివ్వాలి. This God Almighty Nirankar (ఈసర్వశక్తిమంతుడైన నిరంకారుడికి) సాధుసజ్జనులారా దాసుడు ఇంకా అధికంగా ప్రసంగించకుండ ఈపలుకులతో మీనుంచి విరామం కోరుతున్నాడు సమయం చాలా గడిచింది. మధ్యాహ్నం నుంచె మీరు సుందర భావాలను, సక్రమ పద్ధతిలో వ్యక్తపరిచారు. మీరు విన్నారు. ఈవిధంగానే నిన్న గూడా మీరు ఇటువంటి సుందరభావాలు విన్నారు. రేపు కూడా ఈ ప్రకారమే సమాగపు మూడవరోజు వుంటుంది. రేపు కూడా సంపూర్ణ ఆనందం పొందుతారు మీరు ఉత్సాహంగా వుంటారు. ప్రేమా భక్తి జీవితం జీవించడానికి ఆనందం పొందగలరు. దాసుడు యింకా ఎక్కువ చెప్పకుండ మీనుంచి అనుమతి కోరుతున్నాడు.

***సాధు సజ్జనులారా – ధన్ నిరంకార్***

***సమర్పణ – రాజపాల్ నాసా***

***తెలుగు అనువాదం : కె. గోపాలకృష్ణ***

# మాతృశ్రీవచనామృతం

- *నిరంకారీ రాజ మాతాజీ*

**సద్గురువుల ప్రేమను పొంది హృదయం చల్లబడుతుంది. - నిరంకారీ రాజమాతాజీ**

సాధు మహాపురుషుల్లారా ప్రేమతో పలకండి – ధన్ నిరంకార్‌జి.

నేడు అందరు మహాత్ములు ప్రతి సంవత్సరం మాదిరిగానే కలిసి సమావేశమయ్యారు. భిన్నమైన భాషలు వేష భూషణలతో కలిసి కూర్చుని ఉన్నారు. ఎవరో చెప్పినట్లుగా...

**వివిధరంగుల పూసలు ఈవిధంగా కూర్చబడ్డాయి. ఏవిధంగా అయితే పిచ్చివాళ్ళంతా ఒకచోట కూడినట్లుగా రంగ్ - బిరంగే మోతీ ఎస్ ధాగే విచ్ పిరోయెనె ఎసే దెదీవానే సారే ఇకట్టె హోయెనె.**

మహాత్ముల్లారా మీ అందరికి తెలుసు, మనమంతా గృహస్థులం. ఎవరి దగ్గర మనకు ప్రేమలభిస్తుందో అక్కడే మనమంతా కూర్చుంటాము. మనలను దూషించేవారి వద్ద మనం ఎప్పుడూ కూర్చోము. సంసారంలో ఎన్నో జరుగుతూ ఉంటాయి అయినా సద్గురువు యొక్క ఆశీర్వాదంకోసం మనమంతా ఇక్కడకు చేరతాం. ఇంతవరకు 5 లేదా 6 గంటలనుండి, మనదేశంలోని అన్ని భాషల వారినుండి, ప్రవచనముల ద్వారా కాని గేయముల ద్వారాకాని కవిత్వం రూపంలో కాని వారి వారి మనో భావాలను వింటున్నాము. భాష అర్థం కాకపోయినా, సద్గురువుల పేరు వింటూనే ఆభక్తులు సద్గురువు వద్ద పొందిన ప్రేమ, ఆప్యాయతలు స్ఫురణకు వస్తాయి. ప్రపంచంలోను ఎంతో ప్రేమను పశుపక్ష్యాదులను కూడా చూసాము అందుకే చంద్రుణ్ణి చకోర పక్షిని ప్రేమకు చిహ్నంగా చెప్పుకుంటారు.

చంద్రుడు మనకు ఎన్నో వందల, వేలమైళ్ళ దూరంలో ఉన్నాడని అందరికి తెలుసు. కాని చకోర పక్షి భూమిపైన ఉంది. చంద్రునివైపు ముఖం ఉంచుకొని కూర్చుంటుంది. అదేవిధంగా సాధువులు, తమ సద్గురువు దర్శనం కోసం పరుగు పరుగున వస్తారు. నేను ముందుగా చెప్పినట్లుగా, పేర్లు ఎంచుకొంటూ పోతే, పంజాబ్, హరియాణా ఇలా ఎన్నో ఉన్నాయి. అందరికి ఇక్కడికి వచ్చాక స్వాంతన లభిస్తుంది. వారి హృదయాలు శాంతిస్తాయి. అందుకే ఈ విధంగా అంటారు....

**సంత్ పాయీ గురి సతిగురి పూరె**
**సుఖ్ ఉపేజె బాజె అన్‌హద్ తూరె**

పరిపూర్ణమైన సద్గురువు లభించడంతో నీస్మరణతో అనంతమైన సుఖం పొందుతారు.

ఎవరిలో అయితే శాంతి ఉంటుందో, సంతోషం కల్గుతుందో అంటె వారింట్లో శుభాలు జరిగి, సన్నాయి మేళం విన్పిస్తుంది. నాఇంట్లో కళ్యాణం జరిగింది, మంద భాగ్యుడు గురువును పొందాడు, అని ఒక మహాత్ముడు చెప్పడం, అంటే గురువుద్వారా నేను హరిని పొందాను అని అర్థం. ప్రపంచంలో మనం చూస్తూనే ఉంటాం. మనకు పరిచయం లేని వారిని ఆహ్వానించం మనకు ఎదురైనా వారిని పలకరించం. అదే మనకు తెల్సున్న వాళ్ళు ఎదురైతే, గంటలతరబడి నిలబడి మాట్లాడుతాం. ఈవిధంగానే ఈ భక్తులు కూడా పరమాత్ముని జ్ఞానం పొంది, కీర్తిస్తారు. ప్రపంచాన్ని తెలుసు కోకుండా మానవుడు జీవిస్తున్నప్పటికి, అందుకే అంటారు...

**జీనే జాను నహాయి పర్‌తీతీ**

**బిను పరితీతీ హోయిన ప్రీతి**

తెలుసుకోకుండా సాక్షాత్కారం (దర్శనం) కాదు దర్శనం కాకుండా ప్రేమ కలగదు.

ఎవరి గురించైనా తెలియనంతవరకూ విశ్వాసం ఏర్పడదు. ఏదైనా లౌకిక వ్యవహారాలు కూడా తెల్సిన వారితోనే జరుపుతారు. ఈవిధంగానే భక్తులు ప్రత్యక్షపరమాత్ముడు, నిరాకారునితో ఆత్మను యోగంచెందించి, పరమాత్మునిలో మమేకం చెంది ఉంటారు.

**తోహి మోహి మోహి తోహి అంతర్‌కైసా**
**నీవే నేను నేనే నీవు బేధం లేదు**

నీవు నాలో, నేను నీలో ఉన్నాము. అటువంటప్పుడు దూరాలు ఎందుకు, బేధం ఏమిటి, ఎందుకు. అందుకే సద్గురువుల సందేశం అందరికి విన్పించటానికే భక్తులు ప్రయత్నిస్తారు. రండి సోదరులారా కలిసి మెలిసి అక్షరాలతో కథలు అల్లుదాం.

సమర్థుడైన పరమాత్ముడు అందరివాడు. మన ఆత్మలు ఒకటి అయినట్లుగా ఎవరి శరీరంలోంచైతే చైతన్యం వెళ్ళిపోతుందో ఇంక ఏమిలేదు అంటాము. అందుకే మానవజన్మ దుర్లభమని ఇతర జన్మలు ఎన్నోలక్షలున్నాయని, క్రిమి, కీటకాలు, జలచరాలు, పశుపక్ష్యాదులు, పెద్ద పెద్ద జంతువులు అన్నింటిలోను మానవ జన్మ మాత్రమే శ్రేష్టమైనది అందుకే అంటారు....

**కబీర్ మానవ్ జన్మ్ దుర్లభ్‌హై హోయి న బారంబార్**
**జివొ ఫల్ పాకె భుయి గిరహి బహురి నలాగహి డార్**

చెట్టునుండి క్రిందపడిన పండు తిరిగి ఎలా అతుక్కోదో, అదే విధంగా ఈ మానవ జన్మము చేజార్చుకుంటే...

**జమి జమి మరై ఫిరిజమి. బహత్ సజాయి పయియా దేసి లయై**
**కరణ్ కరీమ్ న జాతో కర్తా తిల్ పీడే జీవు ధాణియా.**

అంటే జన్మలు ఎత్తుతూనే ఉంటావు. గానుగలో నూనె గింజలు నలిగి నట్లుగా కొందరు కేవలంగా మరికొందరు ప్రేమగాను విశదీకరించారు.

జీవత్ పితర్ నమానౌ కోవు ముయె సిరాఘని కరాహి

జీవించి మనతో ఉండాలని కోరుతూ ఈ పెద్దాయన రాత్రంతా దగ్గుతూ ఉంటాడు, ఆయన నిద్రపోడు, మనలను నిద్రపోనివ్వడు. ఈయన మంచం మండువాలో వేయండి అంటారు. ఆయన కాలం చేసాక, ఎన్నో కార్యక్రమాలు చేసి యజ్ఞాలు దానాలు మొదలగునవి చేయటం, మనం చూస్తూనే ఉంటాం. దానివల్ల ఒరిగిందేమిటీ? అతడు కాలం చేసేసాడు, వేరే శరీరంలోకి వెళ్లిపోయాడు, పశువుజన్మ నెత్తాడో, పక్షి జన్మనెత్తాడో తెలియదు. అందుకే మానవునికి మరల మరల సందేశం ఇవ్వబడుతుంది.

కాలెయా నాల్ బిగాడెయా, ఘలోయా నాల్ సవార్ మత్ సర్మిందా థి వియె, సాయీకె దర్‌బార్

నీ యవ్వనంలో నీవు యదేచ్ఛగా తిరిగావు. ఇప్పుడు వృద్ధాప్యం వచ్చింది కనీసం ఇప్పుడైనా మారు. ఈ సమయంలో కేవలం మాటల వల్ల ప్రయోజనం లేదు. ఇటువంటి సాధుల సహచర్యం లభించటం చాలా అరుదు. ఇతరులు మనకు హోటల్స్, క్లబ్బులు మొదలగు చోట్ల చాలా మంది కలుస్తారు ఎవరినైతే మనం స్నేహితులుగా భావిస్తామో అక్కడపార్టీలు జరుగుతాయి. ఇక్కడ సాధువుల సమ్మేళనం జరిగి పరమాత్ముణ్ణి కీర్తించటం జరుగుతుంది.

సాధ్ సంగత్‌జి ధన్ నిరంకార్.

అనువాదం - కె. సుశీలారాణి,
హైదరాబాద్

***నాణెము పడిపోయిందని బాధలేదు,***
***మానవత్వం దిగజారుతున్నందుకు బాధపడాలి.***

## ఆంధ్రప్రదేశ్ సికింద్రాబాద్‌లో సంత్ సమాగంలో

# సద్గురు బాబా హరదేవ సింగ్‌జీ మహారాజుగారి ప్రవచనం

*- ఎస్. ఆర్. ప్రజాపతి, ఢిల్లీ*

**ఆంధ్రప్రదేశ్ - సికింద్రాబాద్‌లో సంత్ సమాగం: 9 ఫిబ్రవరి, 2014 నాడు భక్తులను సంబోధించి ప్రసంగించిన ప్రవచనాలు.**

సద్గురువు బాబా హరదేవసింగ్‌జీ మహారాజుగారు విశ్వబంధుత్వ భావాన్ని సాకారం చేయాలని పిలుపునిస్తూ, ఆత్మ భావం జనిస్తే విశ్వ బంధుత్వ భావన కలుగుతుందని ఉద్ఘాటించారు. సత్యంతో సంబంధం కలిపితేనే ఇది సంభవము. వారు సికిందరాబాద్‌లోని హాకీ మైదానంలో ఆంధ్రప్రదేశంలోని వివిధప్రాంతాల నుంచి పట్టణాల నుంచి గ్రామాల నుంచి వచ్చిన శ్రద్ధాళు భక్తుల విశాల జనసమూహాన్ని సంబోధిస్తూ పలికారు.

సద్గురువు బాబా గారు ఈవిధంగా చెప్పారు. మానవత్వ గుణాలైన ప్రేమ, దయకరుణతో వుండాలి. మానవులు బ్రహ్మజ్ఞానులతో కలిసి జీవిత స్థాయిని ఉన్నతంగా చేసుకోవాలి. వర్తమాన కాలంలో మానవుని ఆలోచనలు వికృతంగా వుండటం చూస్తున్నాము, జీవితంలో ఆనందం అనుభవించే బదులు సత్యం (భగవంతుని) తో సంబంధం లేకపోవటం వలన మానవుడు అశాంతితో జీవిస్తున్నాడు. ఆలోచన మరియు ప్రవృత్తి వున్నతంగా వుంటే మన అవస్థగూడా ఉన్నతంగా అవుతుంది.

మానవుడు తన కర్మ మరియు వ్యవహారంతో తన విలువని దిగజార్చుకుంటున్నాడు. ఈ సందర్భములో యిలా చెప్పబడింది. **"కిందపడిన నాణాల విలువతగ్గిందని బాధలేదు. ఖేదమేమనగా మానవుని విలువలు దిగజారి పోతున్నాయి"** మనిషి జీవిస్తున్నాడు. మానవత్వం మరణించింది మనిషి, మానవీయ గుణాలు విస్మరించి జీవిస్తున్నాడు.

ధర్మం పేరుతో గూడా వైరము మరియు ద్వేషము అనే బీజములు నాటబడు చున్నాయి. ఈ కారణం చేతనే అవతారపురుషులను గూడా విభజించారు. రాముడు వారికి అని అల్లాహ మనకి అని అన్నారు. మతము మరియు జాతి ఆధారంగా మానవుని మానవునితో విభజించారు. మానవత్వం దృఢంగా వుంటేనే సోదరత్వం సుదృఢమౌతుంది.

మతం పేరుతో వికృతభావాలు వ్యాపింపజేయటం వల్ల నేడు మతాన్ని మరియు ఆధ్యాత్మికతను వేరుగా చూడటం జరుగుతుంది. ఆధ్యాత్మికత సుదృఢంగా వుంటే మతము మరియు మానవత్వం బలీయంగా వుంటుంది.

ఇండ్లు కట్టబడుతున్నాయి కాని గృహంగా మార్చాలంటే దానిలో నివసించే మానవులు పరస్పరంగా సుఖ దుఃఖాలు పంచుకుంటారు. ప్రేమ, దయ, కరుణ, సహనశీలత విశాలత అనే గుణాలు కలిగి వుంటారు. అప్పుడు గృహం అవుతుంది. అక్కడ

స్వార్థము, ప్రలోభము వుండదు, సంబంధాలతో సఖ్యతలేనిచో, వ్యవహారము మృదువుగా వుండకపోతే దాన్ని గృహం అని ఎలా అంటాము? మన దృష్టి మంచిగలేనిచో అప్పుడది శిథిలం అని పిలువబడుతుంది. సద్గురు బాబాజీ ఆంధ్రప్రదేశ్‌లో ఆధ్యాత్మిక జాగృతి ఉద్యమం ప్రారంభకాలాన్ని తెలుపుతూ వారు 11 సంవత్సరముల ప్రాయంలో హైదరాబాద్ షహన్‌షాగారితో ప్రథమంగా వచ్చినపుడు ఆసమయం తెలుగు భాషవారు ఎవరూ లేకుండెను. కాలక్రమంగా తెలుగు భాషవారు చేరారు సత్య ప్రచారం ఇచ్చటిస్థానిక భాషలోనే జరుగుతూ వుంది.

సత్‌సంగ సభలో అధికసంఖ్యలో వక్తలు తెలుగు భాషలోనే వ్యక్తపరిచారు దీనితోబాటు హిందీ మరియు ఆంగ్లంలో గూడా గీతాలు మరియు వ్యాఖ్యానాలు జరిగాయి, ప్రారంభంలో సద్గురుబాబాగారు వేదికపై ఆగమనం కాగానే ఆంధ్రప్రదేశ్ యొక్క పారంపరిక సభ్యత - సంస్కృతి అనుసారం భవ్యస్వాగతం యియ్యబడింది.

ఆంధ్రప్రదేశ్ యొక్క జోనల్ ఇన్‌చార్జ్ - బహన్ మోహినీ అహూజా గారు సద్గురువు బాబాగారికి, పూజ్య మాతాజీగారికి స్వాగతం పలికారు మరియు ఆంధ్రప్రదేశ్ భూమిని ఈ విధంగా పావనం చేస్తూవుండాలని యాచించారు.


## విజ్ఞాపన

సంత్ నిరంకారీ ఆధ్యాత్మిక తెలుగు మాస పత్రిక

**వార్షిక చందా రూ. 100/- శాశ్వత చందా రూ. 1000/-**

**ఎమ్.ఓ. పంపవలసిన చిరునామా.:**

**ఎడిటర్, సంత్‌నిరంకారీ (తెలుగు) సంత్‌నిరంకారీ సత్సంగ్ భవన్,**
**6-2-970, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500 004.**

**డి.డి. పంపవలసిన చిరునామా:**

**సంత్ నిరంకారీ మండల్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ - 500 004.**

**రెన్యువల్:** ప్రతి సంవత్సరం వార్షిక చందా రెన్యూవల్ జనవరి నుంచి డిసెంబర్ వరకు చెల్లించాలి. మనియార్డర్ ఫారం మీద సరైన ఇంటి అడ్రస్, **టెలిఫోన్ నెంబర్** పోస్టల్ కోడ్‌తో సహా తెలుపగలరు. రెన్యూవల్ చేయకపోతే పత్రిక ఆగిపోతుంది.

**సభ్యులకు గమనిక: ఏ కారణము చేతనైనా మీకు పత్రిక అందనపుడు, చిరునామా మారినపుడు సభ్యత్వము రెన్యువల్ చేయునపుడు సరైన చిరునామాతో మీచిట్ నెంబర్, టెలిఫోన్ నెంబరు తప్పక వ్రాయగలరు. ఇ. ప్రకాశ్ 040-23552607కి ఫోన్ చేయగలరు.**

మీ రచనలు కాగితానికి ఒకవైపే స్పష్టంగా మార్జిన్ వదిలి అర్థం అయ్యేలాగా గుండ్రని అక్షరాలతో రాసి పంపగలరు.
వ్యాసాలు గీతాలు నిరంకారీ మిషను సిద్ధాంతాలు, సద్గురు ఉపదేశ ఆదేశాలు సమయపు సద్గురుని ద్వారానే బ్రహ్మజ్ఞాన ప్రాప్తి, మానవత్వము,ప్రేమ, విశ్వమానవ సోదరత్వం మొదలగు అంశాలు కలిగియుండాలి.

# మనిషి దుస్తులతో కాదు తన ఆలోచన ప్రవర్తన మరియు వ్యవహారం చేత గుర్తింపబడతాడు

*- వికాస్ అరోడా (రేవాడీ, హరియాణా)*



*శ్రీ సంత్ లాల్ నాగపాల్ గారు 1933లో అవిభాజిత భారత్ యొక్క మియావాలీ జిల్లాలోని మాహిణీ గ్రామంలో జన్మించారు. వారి తండ్రిగారు శ్రీ భేలారాంజీ మరియు తల్లి శ్రీమతి మాలిన్ బాయి గారు ధార్మిక ప్రవృత్తితో వుండేవారు. బాల్యం నుంచి నాగపాల్‌గారికి మంచి సంస్కారం లభించింది. 1960లో వారు బాబా అవతార్ సింగ్‌జీ మహారాజు నుంచి బ్రహ్మజ్ఞానం పొందారు. అప్పటినుంచి నేటి వరకు సత్‌సంగం, సేవాస్మరణను, జీవన చర్యగా చేసుకొని ప్రతిక్షణం సుఖమయం చేసుకుంటున్నారు. ప్రస్తుతం (హరియాణా)కి చెందిన ఈ వయోధిక మహాత్మునితో జరిపిన సంభాషణలోని అంశము.*

**ప్రశ్న:-** మీకు బ్రహ్మజ్ఞానం పొందమని ఎవరు ప్రేరణ యిచ్చారు?

**జవాబు:-** ఒకరోజు నేను శ్రీమద్‌భగవద్గీత లోని పదకొండవ అధ్యాయాన్ని చదువుచుంటిని. అందులో శ్రీకృష్ణ భగవానుడు అర్జునుడికి తన విరాటరూపాన్ని చూపించే దృశ్యాన్ని చదువుచుంటిని. పంజాబ్‌నుంచి వచ్చిన ఒక బంధువు నన్ను హెచ్చరిస్తూ యిలా అన్నాడు! కేవలం నోటితోనే చదువుతున్నావా లేక ఈ ప్రభుని విరాట్‌రూపం చూశావా? నేను ప్రశ్నించాను. ఇతన్ని ఎవరు తెలుసు కోగలరు? రెండురోజులు నేను వాదన చేశాను. ఆబంధువు మాటలో ఎంతో సత్యమున్నది. దాన్ని తెలుసుకోవటానికి అతనితోబాటు ఢిల్లీలోని నిరంకారీ మండల్‌కి వెళ్ళాను, అచ్చట సత్‌సంగం తరువాత బాబా అవతార్‌సింగ్ జీ మహారాజు నుంచి బ్రహ్మజ్ఞానం పొందాను.

**ప్రశ్న:-** బ్రహ్మజ్ఞానం పొందిన తరువాత మీ జీవితంలో ఏమి మార్పు వచ్చింది?

**జవాబు:-** బ్రహ్మజ్ఞానం పొందిన తరువాత నాలోని భ్రమలు, భ్రాంతులు దూరమయ్యాయి. సత్‌సంగం-సేవ-స్మరణ చేస్తూ జీవితం ఆనందంగా సాగింది. స్వభావం మారింది. వ్యవహారం సరైనది. వాక్శుద్ధి కలిగింది, నిజంగా సద్గురువు అజ్ఞానమనే కూపం నుంచి బయటకు తీసారు. క్రమంగా స్వర్గమనేది సద్గురుని చరణాలలోనే వున్నదని అనుభవమయింది.

**ప్రశ్న:-** ఏఏ మహాత్ముల వల్ల మీ జీవితంలో అధిక ప్రభావం కలిగింది?

**జవాబు:-** మహాత్ముడు ఆర్. సి. భండారీగారు, భగవాన్ దాస్ దీవానాగారు, జీవన్ దాస్‌గారు మరియు కన్హయా లాల్‌గారు భక్తి భావాన్ని ధృఢపరిచారు.

**ప్రశ్న:-** ఏ బ్రహ్మజ్ఞాని మహాత్మునికి సంబంధించిన

స్ఫూర్తి ప్రసంగం దయచేసి చెపుతారా?

**జవాబు:-** ముప్పై సంవత్సరాల నాటి ఒక విషయం. మహాత్ముడు జీవన్ దాసుగారు (గుడ్‌గాం నివాసి) కుటుంబంతోని రేవాడీలో అద్దెఇంట్లో వుండే వారు. ఒకసారివారు మెహర్‌వాడా వీధిలో ఒక కిరాయి ఇల్లు తీసుకున్నారు. ఆరోజే గుడ్‌గాం సంయోజక మహాత్ముడు భగవాన్ దాస్ దీవానాజి గారి సమక్షంలో సత్‌సంగం జరిగింది. ఏదో కారణంలో ఆ మహాత్ముడు రావటానికి ఆలస్యం అయింది. జీవనదాసు గృహయజమాని కుమారునితో దీవానాగారు ఇంటికివస్తారు. వారిని సత్‌సంగం స్థలానికి తీసుకెళ్లమని చెప్పి సత్‌సంగానికి వెళ్ళారు. 'దీవానా' గారు జీవన్‌దాస్‌గారి ఇంటికి వెళ్ళగా ఆ యువకుడు సత్‌సంగం స్థలానికి దారి చెప్పాడు. జీవన్ దాస్‌గారు సత్‌సంగ్ నుంచి ఇంటికి రాగానే, గృహయజమాని కుమారుడు ఇలా అన్నాడు "సోదరా, మీ బంధువులకు రోజూ సత్‌సంగస్థలం చూపటం నావల్లకాదు అందుచేత మీరు 2 రోజుల్లో మాఇల్లు ఖాళీ చేయండి. ఇందులో నిరంకారుని లీల ఏదో వుందని తలంచి ఆ ఇంటిని ఖాళీ చేశాడు.

కొంతకాలం తరువాత నందరాయ్‌పురవాస గ్రామం పాఠశాలలో గుమస్తాకి తాత్కాలిక పదవి కోసం ఇంటర్వ్యూ జరిగింది. పాతగృహ యజమాని కుమారుడు కూడా చేరాడు. ఇంటర్వ్యూ చేసే ప్రధానోపాధ్యాయుడు జీవన్‌దాస్ గారికి ఆప్త మిత్రుడు. ఈ విషయం ఆయువకుడికి తెలుసు. అతని వంతురాగానే తనను జీవన్ దాసుగారు పంపారని చెప్పాడు. ప్రధానోపాధ్యాయుడు అతన్ని ప్రశ్నించసాగాడు. జీవన్ దాస్‌గారు ఇల్లు ఖాళీ చేసిన సంగతి ప్రధానోపాధ్యాయునితో చెపితే, తన ఉద్యోగం పోయినట్లే అనుకొని భయపడ్డాడు. సాయంత్రం అతడు జీవన్ దాస్‌గారి ఇంటివైపు వెళ్లాడు. వారి ఇంటినుంచి ప్రధానోపాధ్యాయుడు ఎదురుగా రావటం చూసాడు. చెంతకు వచ్చి వారు ఇలా అన్నారు. "యువకుడా నేను జీవన్‌దాస్ ఇంటినుండి వస్తున్నాను. వారు నిన్ను చాలా ప్రశంసించారు. నీలాంటి కష్టించే మరియు నమ్మకమైన గుమస్తా ఎవరుంటారు? రేపు ఉదయం సమయానికి పాఠశాలకు చేరిపో" ఇది విని ఆయువకుడు నిరుత్తరుడయ్యాడు.

జీవన్‌దాసుగారి ఇంటికి వెళ్ళి వారి పాదాలమీద పడిపోయాడు. క్షమాపణ అడిగాడు. జీవన్‌దాస్ అతడ్ని పైకి లేపి ఆప్యాయతతో ఆలింగనం చేసుకున్నాడు. ఇటువంటి సాదృశ్యఘటన బ్రహ్మ జ్ఞానీ సంతు వృక్షం వలె వుంటాడు. రాళ్లతో కొడితే ఫలాలు ఇస్తుంది. ఇల్లు మారటం సామాన్య విషయం కాదు. ఒకొక్క వస్తువుని కట్టాలి పైకి లేపాలి. రెండవ ఇంట్లో విప్పాలి. చాలా కష్టం అవుతుంది. నేడు ఉదయాన్నే వారు కొత్త ఇంటికి వెళ్ళారు. సాయంత్రమే ఇల్లు ఖాళీచేయమని చెప్పారు. మీకు ఎలా అనిపిస్తుంది? కాని మహాత్మ జీవన్‌దాసుగారు చెడుగా భావించలేదు మరియు ఆయువకునికి ఉద్యోగం రావడానికి సహకరించారు.

**ప్రశ్న:-** మీ జీవితం నిరాడంబరంగా వుండడానికి కారణమేమిటి?

**జవాబు:-** నిరాడంబరత మంచిదని సద్గురుడు బోధించారు. ప్రదర్శన ఎందుకు నిరంకారునికి అంతా తెలుసు? ప్రతి కార్యం ఎరిగిన వాడు, మనిషి దుస్తుల వలన కాదు. తన ఆలోచన వ్యవహారం మరియు ఆచరణ వలన గుర్తింపబడతాడు. నావిశ్వాస మేమనగా! బయటకు చూపించక మనసు సాక్షిగా వుంచటం ఉత్తమం.

**ప్రశ్న:-** కుటుంబ జీవనం సుఖంగా వుండాలంటే ఏమిచెయ్యాలి?

**జవాబు:-** ఇటుకలు, సున్నం వున్న గోడలు, వంతెనకు వాడుకోమని ఎప్పుడు చెప్పాయి. ఇటుకలు సున్నంతో ఏమి చేయాలో మనిషిపై ఆధారపడుతుంది. ఇలాగే నోటిలోనుంచి వచ్చిన మాటలు మనసులో అడ్డుగోడలు కట్టాలా లేక వారధి కట్టాలా అనేది మనిషి పై ఆధారపడి వున్నది. అందుచేత మాట్లాడే టప్పుడు ఎవరి మనసుని బాధపెట్టొద్దని గమనించాలి నోరు తెరిస్తే మధురంగా మాటలు రావాలి. ఆవేశంతో మాటలవల్ల పరిణామం తరువాత అనుభవించాలి.

**ప్రశ్న:-** నవయువకులకు మీరిచ్చే సందేశం ఏమిటి?

**జవాబు:-** వయోవృద్ధుల వద్ద అనుభవం ఉన్నట్లు, నవయువకులలో అధికమైన సంకల్పం వుంటుంది. ఇద్దరం కలిసి పరోపకార వాదంతో పని చేస్తే కఠినమైన కార్యాలు కూడా సులభం అవుతాయి. యువకుల మనసులలో పెద్దలెడల శ్రద్ధాభావం వుండాలి. పెద్దలు వారికి కార్యం చేయుటకు స్వతంత్రం యివ్వాలి. యువకులు నేను గొప్పవాడిని కావాలి అనే వ్యాధినుంచి దూరంగా వుండాలి. పదవికోసం, మైకు ముందు మాట్లాడటం అనే తాపత్రయం గురుశిష్యుడిని పతనావస్థకు చేర్చుతుంది.

---

# సాధకుడు

***– సిలువేరు సుదర్శన్,*** హైదరాబాద్

అపూర్ణత్వము అనే మౌలిక సమస్యను అర్థ కామములు పరిష్కరించలేవు. అనేక పరిస్థితులపై ఆధారపడే ఈ భోగములు ఎంతో కాలం మన లేవు. ఒక చోట లాభము వచ్చినదని సంతోషించే లోపులో వెంటనే మరియొక చోట నష్టము వచ్చి, దీనికి సరిపోవును. అపూర్ణదానికి వ్యక్తి క్షణికములగు భోగములను ప్రోగుచేసుకొని పూర్ణుడు కాలేడు. కావున, అర్థ కామముల ద్వారా పరిపూర్ణతను పొందగోరే ప్రయత్నము వ్యర్థమని వివేకవంతులు గ్రహిస్తారు. మానవుని అంతరంగములో నెలకొని యున్న అసంపూర్తి బాహ్య వస్తువుల ఉపలబ్ధి పైగాని, వాటి అభావముపై గాని ఆధారపడి లేదు. ఈ అపూర్ణత్వ వ్యక్తి యొక్క వ్యక్తిత్వములో భాగముగా నున్నది.

నేను పూర్ణత్వమును అనుభవించిన కొన్ని క్షణములు గలవు. ఏ క్షణములలోనైతే నేను నాయందు గాని, నా చుట్టు ఉండే ప్రపంచము నందు గాని ఏ విధమైన మార్పును అపేక్షించనో, అవి పూర్ణత్వమును అనుభవమునకు తెచ్చే క్షణములు.

మనము పూర్ణులమై ఉండే క్షణములో మరియొక దానిని దేనినీ అపేక్షించము. ఆ క్షణములో దేనినీ కోరకుండ, మనం మనంగా నిలిచి ఉంటాము. అప్పుడు మనకేమి అక్కరయుండదు. మనము మనలోగాని, బాహ్య పరిస్థితులలో గాని మార్పు కొరకు ప్రాకులాడము.

పూర్ణత్వము అనగా దానిని మించిన మరియొక నిండుదనముండదు. ఉన్నది పూర్ణమే. పూర్ణమును మించిన అతిశయ పూర్ణమింకొకటి లేదు. ఇది వాయిదాలలో రాదు. మనము నిరంతరము పూర్ణత్వమును అందుకొనుటకు శ్రమిస్తుంటాం.

ఉన్న దానిని యథాతథముగా తెలియుటకు జ్ఞానము అని పేరు. ఒక ఘటనలో ప్రత్యక్షముగా తిన్నగా పాల్గొనుటకు అనుభవమని పేరు.

అనుభవమును నెమరువేసుకొని జీర్ణించు కున్నప్పుడు దానినుండి జ్ఞానము జనించును. మనకు జ్ఞానం కలిగినప్పుడు, దానిలో ప్రత్యక్షానుభవము కూడా అంతర్భాగమై యుండును. అనుభవముయొక్క స్వరూపమును యథాతథముగా అర్థము చేసుకున్నప్పుడు కలిగేది జ్ఞానము. కావున, అనుభవము, జ్ఞానము ఒకటి కావచ్చును, కాక పోవచ్చును.

అనుభవము జ్ఞానమునకు దారితీయగలదు. అనుభవములో కానవచ్చే విరోధములను జ్ఞానము పరిష్కరించును. కాని జ్ఞానమును ఖండించుట సంభవము కాదు.

అభిప్రాయములు జ్ఞానమునకు అనురూపముగా ఉండవచ్చును, లేకనూ పోవచ్చును. జ్ఞానమనే అర్హత పొందాలంటే, పరిశీలన అనే పరీక్షలో నెగ్గవలసి యుండును.

అనుభవములో సూర్యుడు ప్రతిదినము ఉదయము తూర్పున ఉదయించి, పశ్చిమమునకు పయనించి అస్తమించును. కాని ధ్రువ ప్రాంతములలో సంవత్సరంలోని ఆయా కాలఖండముల యందు సూర్యుడు వృత్తాకారముగా పయనించును. వారికి సూర్యాస్తమయములు అనుభవములోకి రావు. ఈ అనుభవాలు యదార్థమా? కాదా? దీనికివాస్తవికతతో గల సంబంధమెట్టిది?

భూమి యొక్క దృష్టికోణములో సూర్యుడు స్థిరముగా నున్నాడు. సూర్యుని యందు ఉదయాస్తమయములు గాని, వృత్తాకారపు పరిభ్రమణము గాని లేవు.

కాని, పరిశీలించి విశ్లేషించినప్పుడు, సూర్యునకు భూమికి మధ్యగల యదార్థమగు సంబంధము అవగాహనకు వచ్చి, పైన చూపబడిన విరోధములు దూరమగును. ఈసత్యము తెలుసుకొనుట జ్ఞానము. అనుభవములు, కేవలము కానవచ్చుటయే గాని యదార్థము కాదు. జ్ఞానము అనుభవములనన్నింటినీ తనలో ఇముడ్చుకొనుటయే గాక, విరోధములను సమాధాన పరచును.

మనము అపూర్ణులమని అనుభవములో అధికముగా కలుగును. అలాగే లోపములేని పూర్ణులమనే అనుభవాలు కలిగే క్షణములు కొద్దిగా కలవు.

ఆత్మయనగా నేను. విచారమనగా పరిశీలన. పై అనుభవాలలో విరోధమును పరిష్కరించుటకై ఆత్మ విచారమావశ్యకమైయున్నది. పూర్ణత్వము ఒక వస్తువు కాదు. పూర్ణత్వము మనపై కేంద్రితమై యున్నది. నేను కోరేది నాకంటే భిన్నముగా ఉండే పూర్ణత్వము కాదు. అర్థ కామముల ద్వారా ప్రయత్నిస్తుంటాం. మనలో జిజ్ఞాస కలిగినప్పుడు, సాక్షాత్తుగా పూర్ణత్వమునే అన్వేశించే ముముక్షువులమవుతాము. ప్రవృత్తి ద్వారా వస్తువులను సంపాదించుటకై శ్రమించుట యగును. నివృత్తి ద్వారా లభించిన దానిని పరిత్యజించుట యగును.

ఈ రెండును అపూర్ణత్వము అనే సమస్యకు పరిష్కారములుచూపలేవు. కాని మనకు మన అపూర్ణత్వము స్వీకారము కాదు. కాని సహజ సిద్ధమగు అంతఃప్రేరణను విడిచిపెట్టుట సంభవం కాదు. గాలిని పీల్చాలనే కోరిక ఆహారము తినాలనే కోరిక మొదలగు సహజ సిద్ధమగు వేగములను త్రోసి పుచ్చలేము. గాలి పీల్చుటను బంధించిననూ గాలిని పీల్చాలనే కోరిక తొలగదు. భోజనం మానివేసినను తినాలనే ఆకాంక్ష మిగిలియుండును.

మనం పరిపూర్ణులం కావాలనేది విశ్వజనీనమైన

కోరిక. దానిని విడచుట వ్యక్తుల చేతులలోని పనికాదు. అపూర్ణత్వముతో ఆనందముగా జీవించలేము.

పరిపూర్ణుడను కావాలనే ఆ కాంక్షలను విడచిపెట్టలేము. అపూర్ణత్వంతో ప్రశాంతంగా జీవించలేము అర్థకామముల కొరకై చేసే పరిశ్రమకు దాని వెనక మౌలికముగా పూర్ణత్వము పొందాలని అంతఃప్రేరణ గలదని గుర్తించినాము. అర్థ కామాన్వేషణలో పూర్ణత్వము లభించదని మనము గుర్తించాం. కావున, ఈ అన్వేషణలో పరిపూర్తి కనిపించడం లేదు. త్యాగము చేసిన పరిపూర్తి రాదు. దీనినిగ్రహించిన మనము ముముక్షువులమై ఈ పరిచ్ఛేదములనుండి విముక్తిని అభిలషించుచున్నాము. ఈ కోరే విముక్తి సాధించుటకై మరియొక ఉపాయము కనబడుట లేదు.

సఫలత రెండు రకములుగా కలదు. నా వద్ద లేని దానిని సంపాదించుట మొదటి రకమై యున్నది. ఈ సఫలత మనకు అనుభవములోకలదు. రెండవ రకము సఫలతను మనము గుర్తించము. ఇది మనవద్ద కల దానినే సంపాదించడం.

మనకు లేని ఇళ్ళను జీవిత భాగస్వాములను, పిల్లలను, ధనము, కీర్తి ఆరోగ్యము మొదలైనవన్ని వాటిని కొంత సమయంలో కష్టపడి సంపాదించగలము. ప్రయత్నించి ఉన్న స్థానం నుండి ఇంకొక స్థానానికి నడచిగాని, పరుగెత్తి గాని, కారులోగాని, విమానంలో గాని చేరగలము. మట్టి ముద్దలో కల ఆకృతులను ప్రయత్నించి కుండ మొదలగు ఆకారములలోకి మార్చగలము.

ప్రతి ప్రయత్నం స్వభావంచే పరిచ్ఛిన్నంగా యుండును. ఆరంభమై అంతము అగును. ప్రయత్నానికి హద్దులు కలవు. వీటి ద్వారా సాధించే సఫలతలు కూడా హద్దుకు లోబడి యుండును. కనుక ఫలము సీమితమై యుండును. కొత్త పరిస్థితిని నిర్మాణము చేసిన, పాత పరిస్థితిలో మార్పులు వచ్చును. ఈ కొత్త, పాత స్థితులు ఒక దానికి మరియొకటి పరిచ్ఛేదకములు అనగా ఒకటి అంతమై రెండవది ఆరంభమగును.

పూర్ణత్వ ప్రాప్తి అనగా మోక్షమనే సఫలత నాల్గవ పురుషార్థమై యున్నది. మనము కోరే పూర్ణత్వము అనంత తత్త్వమునకు లేశమైనను తక్కువది కాదు. తాను పూర్ణుడు, సమగ్రమైన వాడు, లోటులేని వాడు అనే సత్యమును కనుగొనాలని మనందరి ఆకాంక్ష. మార్పులను సాధించే ప్రక్రియలద్వారా సాక్షాత్కరించేది కాదు.

అపూర్ణుడగు పరిచ్ఛిన్న వ్యక్తి వివిధ ప్రక్రియలచే తనలో మార్పులు తెచ్చు కొని పూర్ణుడగుట అసంభవం. లోపల, బయట ఏ మార్పులను సాధించిననూ, వాటి ద్వారా పరిచ్ఛిన్నుడగు వ్యక్తులు అనంతులుగా మారుట కల్ల.

వ్యక్తి నుండి కాలములో గాని, దేశములో గాని విడివడి యున్నది ఏదైనా పరిచ్ఛిన్నమే. అనగా లోటుతో కూడినదైయున్నది. భవిష్యత్తులో ఎప్పుడో ఎక్కడో పూర్ణత్వము సిద్ధించునని తలంపరాదు.

అట్లైనచో, బహుశః పూర్ణత్వము సర్వదా పొందబడియే ఉన్న దానిని పొందుట అనే రకానికై చెంది యుండును. పూర్వమే పొందబడి యున్న దానిని ఎవరైననూ తిరిగి ఎట్లు పొందగలరు. ఇప్పటికే పొందబడి యున్న దానిని మరల పొందుట సంభవం కాదు. ఒకే కాలము, ఒకే దేశము ఆధారముగా నున్నప్పుడు ఒక వస్తువుండగా, రెండవ వస్తువు అదే స్థానంలోకి అదే కాలములోరాజాలదు.

కాని భిన్నముగా, పూర్వమే పొందబడియున్న దానిని మరల పొందుట సంభవమయ్యే మరియొక స్థితి ఉండవచ్చును. నా వద్ద వస్తువున్న సంగతి నాకు తెలియదు. అజ్ఞానముచే మన వద్దనే ఉన్న దాని కొరకై అన్వేషించుదుము. అజ్ఞాన కారణంగా గుర్తించని సందర్భములలో పొందుట కొరకై శ్రమించుట సంభవమే.

మనమొక దృష్టాంతమును పరిశీలిద్దాము. నేను

పుస్తకము చదువుతూ క్షణము విశ్రాంతి గోరి కళ్ళ జోడును అసంకల్పితముగా తలపైకి జరిపినాను. కొద్ది నిముషముల తర్వాత మరల పుస్తకము చదువనారంభించినాను. కళ్ళ జోడు కొరకై బల్ల మీద, బీరువా లోపల అంతట వెదకినాను. జారి క్రింద పడుటకు సిద్ధముగా అదినావద్దనే తలమీద వ్రేలాడుతున్నదనే సత్యమును నేను గుర్తించలేదు. కళ్ళజోడునుఎవరో తీసినారు; వెంటనే కావాలి. వెదకండి అని కేకలు పెట్టినాను. ఆసమయములో కళ్ళ జోడు ఒక క్షణమైనను నాకు దూరము కాలేదు. అజ్ఞానము వలన నా వద్దనే ఉన్న కళ్ళ జోడుకు దూరమైనాను. సాధకుడనగు నాకు మధ్యలో దేశము, కాలము దూరము లేదు. కళ్ళ జోడు శిరస్సుపైననే ఉన్నది. గనుక ఈ సాధనలో చేరుకోవలసిన లక్ష్యము (సాధ్యము) కూడనేనే. ఈ రెండు "నేను"లకు మధ్యగల దూరము అజ్ఞానము మాత్రమే.

అపూర్ణత నుండి విముక్తి అనగా మోక్షము (అనంతత్వము) అనేది నాల్గవ పురుషార్థము. ప్రయత్న సాధ్యము కానేరదు. పూర్ణత్వము యొక్క స్వరూపమును విచారించినచో, మోక్షము నిత్య సిద్ధమై యుండియు అజ్ఞానం వలన అన్వేషింపబడే లక్ష్యమై యున్నది. అనగా అజ్ఞానం యదార్థ స్వరూపమును నానుండి దాచిపెట్టినది. ఆ అజ్ఞానము యొక్క వినాశమే నాకు లక్ష్యము అగును. అనగా జ్ఞానమును సంపాదించే ప్రయత్నం చేయుదును.

ఈ విధమైన వివేకము గల ముముక్షువునకు జిజ్ఞాసువు అని పేరు. ఆత్మ విషయములో అజ్ఞానమే సమస్య. ఆత్మ జ్ఞానమును పొందుటయే పరిష్కారం. ఆత్మ జ్ఞానమునకే మోక్షమని పేరు.

ఆత్మ జ్ఞానము పొందుటకు ఆత్మ విచారం అత్యావశ్యకం. మనకు గల అనుభవాలు మన గురించి మనకు పరస్పర విరుద్ధములగు సమాచారముల నందించుచున్నవి. మనకు రెండు రకాల అనుభవాలు గలవు. ఒక రకపు అనుభవాలు మనము అపూర్ణులమనే నిష్కర్షకు దారి తీయుచుండగా, మరియొకరకపు అనుభవములు మనము పూర్ణులమని సూచిస్తున్నవి. ఈ రెండు రకాల అనుభవాలను సమన్వయ పరచి, మనము పూర్ణులమనే సత్యమును దర్శించవలసి యున్నది. దానికిఆత్మ విచారమని పేరు. వ్యక్తి తన యొక్క స్వరూపమును కనుగొనుటకు దారిని చూపే ఇట్టి విచారమునకే వేదాంతమని పేరు.

**"పూర్ణ మదఃపూర్ణమిదం పూర్ణాత్పూర్ణ ముదచ్యతే**
**పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణమేవా వశిష్యతే"**

నీవు సత్యాన్ని దర్శించదలచుకుంటే, ప్రతిదీ వున్నది వున్నట్టుగా, దాని స్వస్థానంలో, ఒక దానికి బదులుగా ఇంకొకటి ఎన్నుకోకుండా తెలుసుకోవాలి. ఈ ఆత్మసాక్షాత్కారము ఈ సమయపు సద్గురువు నిరంకారీ బాబా శ్రీ హరదేవసింగ్ జీ మహారాజుగారు, శరణార్థులైన జిజ్ఞాసులకు చేయిస్తున్నారు.

# జీవించే కళను నేర్పేవారు సద్గురువు

*- లేములవాడ విజయ్‌కుమార్ - జగిత్యాల*

మానవుడు సమాజంలో ఎంతో హోదాతో, గౌరవంతో మంచి జీవనాన్ని గడపాలనుకుంటాడు. ఎదుటి వ్యక్తి నుండి ఒక గౌరవాన్ని, విలువను పొందాలనుకుంటాడు.

ఎందుకంటే మనిషి భ్రమలో బ్రతికి ఈ భౌతికమైన సుఖాలను కోరుకుంటాడు. వీటిని సంపాదించి అహాన్ని పెంచుకుంటాడు తనే అందరికీ ఎక్కువగా కనిపించాలని. తననే చాలా పొగడాలని, శభాష్ అనాలని ఒక పిచ్చి భ్రమలో ఆశతో బ్రతుకుతాడు.

ఈ కథ చూడండి

ఒక చిన్న గ్రామంలో ఒక ధనవంతుడు ఉన్నాడు. ఆయన ఒక పది అంతస్తుల మేడ కట్టాడు. ఆ ఊరిలో ఎవరికి అంత పెద్ద మేడ లేదు. అయితే తన కన్న గొప్పవాడు లేడు. నేను అందరికన్న ధనికుడ్ని అనే అహము చోటుచేసుకుంది.

అప్పటి నుండి ఊరిలోకి వచ్చిన ప్రతి రాజకీయ నాయకుడ్ని, పెద్దవారిని, ధనవంతులను, బంధువులను మిత్రులను అందరిని తన ఇంటికి తీసుకువెళ్ళేవాడు. రోజు వాళ్ళు చూసి చాలా బాగుంది, అనేవాళ్ళు అలా అన్నప్పుడు ఈ ధనవంతునికి చాలా సంతోషం కలిగి వాళ్ళకు చెప్పేవాడు. ఇది పది అంతస్థుల మేడ ఇందులో 9 అంతస్థులు కిరాయికి ఇచ్చాను. 10వ అంతస్థులో నేనే ఉంటాను. అని వాళ్ళందరికి చెప్పేవాడు. వాళ్ళంత అనే వాళ్ళు శభాష్ నీవు చాలా అదృష్టవంతుడివి. నీవు ఎంతో గొప్పవాడివి అనే వాళ్ళు అలా అంటే ఈ ధనవంతుడు చాలా సంబరపడి పోయేవాడు.నాకన్న గొప్పవాడు లేడు అని తనలో తాను పొంగిపోయేవాడు. మరణం కూడా లేదు అనే ఒక పిచ్చి భ్రమలో ఉన్నాడు. అయితే అలాగే కాలం గడుస్తోంది.

ఒక వ్యక్తి ఆ ధనవంతునితో అన్నాడు. నీవు అందరిని ఇంటికి తీసుకెళ్ళావుకాని మన ఊరికి ఒక సాధువు (గురువు) వచ్చాడు. ఆయనను తీసుకెళ్ళి శభాష్ అనిపించుకో చూస్తాను అన్నాడు. ఈ ధనవంతునికి అనిపించింది. ఎంతో ఆస్తి, ఐశ్వర్యం ఉన్న వారంతా నన్ను శభాష్ అన్నారు.

ఈ సాధువుకు ఏముంది నన్ను శభాష్ అనకుండా ఉంటాడా, తీసుకువెళ్లి చూపిస్తా అనుకొన్నాడు. ఆ సాధువు దగ్గరికి వెళ్లాడు ఒక చెట్టుక్రింద సత్సంగం జరుగుతుంది. ఆ జనం మధ్యలో కూర్చున్నాడు. సత్సంగం అయిన తరువాత గురువుగారు మా ఇంటికి రండి. మా ఆదిత్యం స్వీకరించండి. అని ఇంటికి తీసుకు వెళ్ళాడు. ఇది ధనవంతుడు మొదలుపెట్టాడు ఇది పది అంతస్తుల బంగ్లా, 9 అంతస్తులు కిరాయికి ఇచ్చాను. 10వ అంతస్తులో నేను ఉంటాను. అని చెప్పుతు ఉన్నాడు. గురువు మాత్రం ఏమి అనటం లేదు. ధనవంతుడు అనుకుంటున్నాడు. గురువు శభాష్ అనటం లేదు. ఒక కషాయ బట్టలు వేసుకొని ఉన్నాడు. నా దగ్గర ఉన్న దాని గురించి ఏమి విలువ తెలియదా ఏమిటి? అని అనుకొంటున్నాడు. గురువుగారిని పదవ అంతస్తుకి తీసుకువెళ్లాడు మళ్లీ మొదలు పెట్టాడు. ఇది హాలు ఇది కిచన్ ఇది బెడ్‌రూం నేను పైన ఉంటాను చూడండి అన్నాడు. గురువు ఏమి అనటం లేదు. ధనవంతుడు అనుకుంటున్నాడు. వచ్చిన వాళ్ళంత బంగ్లా క్రిందనుండి చూడగానే చాలా బాగుంది అని ఎంతో పొగిడారు. కాని సాధువుకు (గురువుకు) ఏమైంది ఏమి అనటం లేదు. అని మళ్ళీ మొదలు పెట్టాడు తన గురించి చెప్పటము.

భోజనం కూడా స్వీకరించారు. భోజనం బాగుంది అని కూడ అనటం లేదు. ఆ ధనవంతునికిచాలాకోపం వచ్చింది. ఎందుకంటే శభాష్ అన లేదని అందరు చాలా ఆనందంగా సంతోషంగా నన్ను పొగిడారు మీరు మాత్రం ఏమి అనటం లేదు ఎందుకని అని అడిగాడు ధనవంతుడు.

గురువు గారు అన్నారు. అదే నాయనా ఆలోచిస్తున్నా ఈ పదవ అంతస్తులో నీవు చనిపోతే నీ శవాన్ని ఎలా కిందకి తీసుకురావటం. కొద్దిగ కష్టం అవుతుంది ఏమో అని బాధ పడుతున్నాను అన్నాడు. అంతే ఆ ధనవంతునికి మరణం గుర్తుకొచ్చింది. ఆ గురువుగారి చరణాల మీద పడిపోయాడు – జ్ఞానాన్ని పొందాడు.

దీని భావము: – గురువు మరచిపోయిన దాన్ని గుర్తు చేయడానికే అవతరిస్తారు. మరణాన్ని కూడా మరచి మాయలో బ్రతికాడు ఆధనవంతుడు. గురువు అతడిని సక్రమ మార్గంలో నడిపించాడు (ఈ రోజు సద్గురు బాబా హరదేవ్ సింగ్ జీ మహరాజ్ గారు కూడా మానవునికి జీవించే కళను నేర్పుతున్నారు.)

అందరము ఒకసారి "సద్గురు బాబా"కి జయము పలుకుదాము.

# గురు భక్తి

**– దాట్ల విజయకుమారి,** ఏలూరు పాడు

గురుభక్తి కొరకు గురుపూజ అత్యంత మహత్వపూర్ణమయినది. శిష్యుడు గురువును పూజించటం ద్వారా తన కృతజ్ఞతను తెలుపుతాడు.

గురు బ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర గురు సాక్షాత్ పరబ్రహ్మ యొక్క భావము గురుపూజకు మూలాధారము.

సుఖదుఃఖాల సమ్మిళితము జీవితము. అయితే గురు పూజ వలన కలిగే ఆనందము అఖండమైనది మరియు సతతము ఉండేది.

సద్గురువు ఈ చరాచర జగత్తుకి పరమపిత, సర్వశ్రేష్టుడు మరియు పూజ్యనీయుడు. అఖిల బ్రహ్మాండములో సద్గురువుకి సాటి రాగల వారుఎవరూ లేరు. భక్తుడు ఎల్లప్పుడూ తన తప్పొప్పులను క్షమించమని సద్గురువును యాచిస్తూ ఉంటాడు. వేడిన వారిని ఉద్ధరించటం సద్గురువు యొక్క సహజ స్వభావము. సద్గురువు యొక్క చరణ ధూళి లభించుట దుర్లభము. సద్గురు చరణాలను స్పృశించి గంగా నది మూడు లోకాలను పావనమొనర్చే పవిత్ర జలముగా మారింది. సద్గురు పాద స్పర్శ వలననే రాయి అహల్యగా మారింది సద్గురు యొక్క చరణ కమలాల చింతన వలన అంతఃకరణము శుద్ధి అవుతుంది. గురు శిష్య పరంపర యొక్క వాస్తవ రూపాన్ని సద్గురువు స్వయంగా జీవించి చూపిస్తారు. యుగపురుషుడు బాబా అవతార్ సింగ్ ఈ మహారాజ్ వారు ఆరంభములో బాబా బూటాసింగ్‌జీ మహారాజ్ వారికి ఏ సత్కారం చేసారో అటువంటి సత్కారమే తరువాత బాబా గురుబచన్ సింగ్‌జీ వారికి కూడా చేసారు.

**సద్గురువు మరియు పరమాత్మ ఇద్దరూ ఒకరేనా? ఇద్దరిలో భేదముందా?**

**గురువు మరియు పరమాత్మలో ప్రాధాన్యత ఎవరికి ఇవ్వాలని విశ్లేషిస్తే**

**గురుబ్రహ్మ గురు విష్ణు గురు దేవో మహేశ్వర**

**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః**

**దీని భావము గురువే బ్రహ్మ : గురువే విష్ణువు, మరియు గురువే పరమేశ్వరుడు.**

జగతిని సృష్టించి, పోషించి మరియు శాంతపరచే మూడు శక్తులూ గురువులో ఇమిడి ఉన్నాయి.

పరమాత్మ నిరాకారుడు. సద్గురువు శరీర ధారుడు. శరీరము ధరించినప్పటికీ విదేహునిగా నిరాకారుని లీలలను సాకార శరీర రూపంలో ప్రదర్శిస్తారు. గురు శబ్దములో గు యొక్క అర్థము అంధకారము మరియు రెండవ అక్షరమైన రు యొక్క అర్థము పారద్రోలేవాడు. గురువు జ్ఞాన జ్యోతిని వెలిగించి శిష్యుని యొక్క అజ్ఞానమనే అంధకారాన్ని తొలగించి ప్రకాశం వైపుకు నడిపిస్తారు.

సద్గురు ప్రసాదించిన జ్ఞాననేత్రము ద్వారా సత్యాసత్యాలను శిష్యుడు గుర్తించగలుగుతాడు. మరియు గురువు కంటే అధిక కల్యాణం కలిగించే వారు సంసారంలో ఎవరు ఉండగలరు? ఎవరూ లేరు.

నేడు ఎవరిని భగవంతునిగా ఆరాధిస్తున్నామో వారి జీవితము కూడా గురువు ద్వారానే సత్యము వైపుకు మరల్చబడింది. శ్రీరామచంద్రులు వశిష్ట మహర్షి శిష్యునిగా మరియు సాందీప మహర్షి వెన్న దొంగ అయినటువంటి శ్రీకృష్ణున్ని జ్ఞానులలో అగ్రగణ్యుడుగా తీర్చిదిద్దారు. వివేకానందునికి చికాగో సమ్మేళనంలో అందరిప్రశంసలు పొందటానికి కావలసిన శక్తిని ఎవరిచ్చారు? స్వామి రామ తీర్థునికి తత్వదర్శి బ్రహ్మ నిష్టుడిగా ఎవరు చేసారు? స్వామి దయానంద సరస్వతిలో సమాజ ఉద్ధరణ చేయాలన్న ప్రబల కాంక్షను ఎవరు రగిలించారు? ఈ అన్ని ప్రశ్నలకు

ఒకటే సమాధానము గురువు.

తులసిదాస్ గురువు లేక సంసార సాగరాన్ని ఎవరూ దాటలేరని ఈక్రింది శ్లోకం ద్వారా తెలిపారు.

**बिना गुरू भव निधि तरई न कोई**
**जो बिरंची शंकर सम होई**

అందుచేతనే గురువు యొక్క స్థానము భగవంతునికన్నా ఉన్నతమైనదిగా నిర్వివాదంగా అంగీకరించటమైనది.

అంధుడైన మానవుడు భగవంతుడు వేరు గురువు వేరు అని చెపుతున్నాడు.

భక్త కబీరు మాటలలో

**कबीरा ते नर अंध है, गुरू को कहे और**
**हरि रूठे गुरू टौर है, गुरू रूठे नहीं टौर**

భగవంతుడు కోప్పడితే గురువు రక్షిస్తాడు. గురువు కోప్పడితే రక్షించే వారెవరూ లేరని కబీరుదాస్ తెలుపుతున్నారు.

లోతుగా ఆలోచిస్తే, అహంకారమనే రోగమును దూరము చేసి ముక్తిని కలిగించే ఔషధము పరమాత్మ. ఈ ఔషదాన్ని ప్రసాదించే వైద్యుడు గురువు. ఔషధము గొప్పదా లేక వైద్యుడు గొప్పవాడా అని ఆలోచన చేస్తే ఔషధము యొక్క గొప్పదనము వైద్యుని పట్ల గల విశ్వాసం మీదే ఆధారపడి ఉంటుంది.

వైద్యుని యందు ఎవరికైనా విశ్వాసం మరియు శ్రద్ధ కనుక లేకపోతే ఔషధమును స్వీకరించము. కనుక ఔషధము కంటే వైద్యుడే గొప్పవారు. అందుకే గురువు దాత మరియు హరి దానము. హరి శక్తి అయితే గురువు శక్తివంతుడు. హరి వజ్రమైతే గురువు వజ్రపు గని.

ఈ కారణాల వలననే మహాపురుషులు ఈ క్రింది విధముగా చెప్పవలసి వచ్చింది.

**गुरू गोबिंद दोऊ खड़े, काके लागू पाय**
**बलिहार गुरू आपणा, जिनि गोबिंद दिये मिलाय**

– కబీరదాస్

గురువు గోవిందుడు ఎదురైతే ఎవరికి నమస్కరించను? గోవిందునితో కలిపిన గురువుకే నన్ను నేను సమర్పించుకుంటాను.

ముక్తి పరమాత్మనుకలవటం ద్వారా ప్రాప్తిస్తుంది. మరి గురువు గుణగానము ఎందుకు చేయాలి అని కొందరు ఆలోచిస్తుంటారు. ఇక్కడ మనము ఒకటి గమనించాలి. దాహము నీటి వలన తీరుతుంది. ధన్యవాదాలు ఇచ్చిన వారికి తెలుపుతాము కాని నీరుకి కాదు. ఆకలి భోజనము వలన తీరుతుంది. ధన్యవాదాలు అన్నదాతకు తెలుపుతాము కాని భోజనముకు కాదు. పరమాత్మ యొక్క కలయిక వలన జన్మజన్మల దుఃఖము సమాప్తమవుతుందనేది సత్యం కాని పరమాత్మను పరిచయం చేసిన గురువు వందనీయుడు. జ్ఞానము, భక్తీ గురువు లేక సంభవము కావు. సాక్షాత్తు భగవంతుడినే ప్రత్యక్షం చేసుకున్నా గురు కృప లేనిదే ముక్తి లేదు.

గురువు జ్ఞాన దాత మరియు భక్తికి ఆధారం కూడా. శ్రద్ధతో కూడుకున్న సేవకు ప్రతిరూపమే భక్తి. నిరాకార పరమాత్మ యొక్క సాకార రూపమే లేకపోతే సేవ ఎవరికి చేస్తాం? చరణాలు ఎవరివి స్పర్శిస్తాం? ఎవరి వాక్కులు శ్రవణము చేస్తాం? ఎవరిని సాకారంగా వీక్షిస్తాం?

పరమాత్మలో మూడు స్వరూపాలు ఉంటే, పరమాత్మ కంటే గురువులో రెండు స్వరూపాలు అధికంగా ఉన్నాయి. హరి జ్ఞాన స్వరూపుడు (సత్): ప్రేమ స్వరూపుడు (చిత్) మరియు ఆనంద స్వరూపుడు (ఆనంద్) కాని గురువు ఈ మూడు స్వరూపాలతో పాటు నామ మరియు రూపమును కూడా కలిగి ఉంటారు. నామరూపాలు (విగ్రహం) కలిగి ఉండటం వలన వారి దర్శనము. చరణ స్పర్శ, సేవ మొదలగునవి అన్నియూ చేయగలం. వారి వాణి శ్రవణం చేయగలం, మనం వారికి వినిపించగలం. అందుకే గురు గీతలో

ధ్యాన మూలం గురోర్ మూర్తి:
పూజా మూలం గురోర్ పాదం
మంత్ర మూలం గురోర్ వాక్యం
మోక్ష మూలం గురోర్ కృప

దీని భావము: ధ్యానానికి మూలం గురువు కావున గురువును ధ్యానించు.

పూజకు మూలం గురుచరణాలు కావున గురుచరణాలను పూజించు.

మంత్ర మూలం గురు వచనాలు, వాటిని ఆచరించు.

మోక్షానికి మూలం గురువు యొక్క కృప, అనగా మోక్షప్రాప్తి కొరకు గురు కృపకు పాత్రులవ్వాలి. వాస్తవంగా ఎవరికైతే పరమాత్మతో యోగం చేసే పూర్ణ సద్గురు లభిస్తారో వారి జీవనం సఫలం. వారి కంటే భాగ్యశాలి ప్రపంచంలో ఎవరుంటారు?

1. సద్గురువు యొక్క వాక్కు అత్యంత శక్తివంతమైనది.

2. సద్గురువు యొక్క ఆశీర్వాదం యుగాల వరకు ప్రభావం కలిగి ఉంటుంది.

గురు వచనాలను పాటించటం వలన మూడు లాభాలు ఉంటాయి.

1. గురువు కీర్తిని పెంచిన వారమౌతాము.
2. హరి నామ స్మరణ స్వతహాగా జరుగుతుంది. మరియు
3. దుర్మతి చెంత చేరదు.

సద్గురు యందు విశ్వాసము కలిగి ఉంటే నిరాకార పరమాత్మ యొక్క ఇచ్ఛానుసారం జీవిస్తాం. అందుచేతనే గురువు యొక్క పూజ అన్నిటి కంటే ఉత్తమమైనది. ఎవరు గురువును పూజిస్తారో వారు కూడా ఉత్తములౌతారు.

నేడు మన ముందు సద్గురు బాబా హరదేవ్ సింగ్ జీ మహారాజ్ వారు నిరాకార పరమాత్మయొక్క సాకార రూపుడుగా మనకు లభించారు. అట్టి గురువుకు పూజ శ్రద్ధ అనే పళ్ళెములో, ప్రేమ అనే పుష్పాలతో, భక్తి అనే కుంకుమతో, జ్ఞానమనే చందనముతోచేయాలి. గురు మార్గములో పయనించటం వలన కలిగే ప్రభావము మనస్సు, వాక్కు మరియు కర్మల ద్వారా ప్రకటితమవ్వాలి.

గురు భక్తుడు సద్గురువును ఈ విధంగా వేడుకుంటాడు.

ఓ గురుదేవా? నిన్ను స్తుతించే తెలివికాని, నీ గుణగణాలు కీర్తించే వాణిలో శక్తి గాని నా వద్ద లేదు.నేనుస్వయంగా నీ చరణాలలో సాష్టాంగ దండ ప్రమాణం చేస్తూ మీ చరణ ధూళిగా మరియు ఎల్లప్పుడూ మీ కృపకు పాత్రుడవుదును గాక.

## నిన్ను నీవు మోసగించుకోవడం లేదు కదా?

*కె. ప్రవీణ్ కుమార్, నిజామాబాద్*

మామయ్య అల్లుడితో ఇలా అన్నాడు. నేను విదేశాలకు వెళ్తున్నాను. నువ్వు ఆర్కిటెక్టువు, అంటే భవనాలను నిర్మించేవాడివి. ఇదిగో తీసుకో చెక్‌బుక్. మంచి ఇంటిని నిర్మించు. త్వరగా తయారుకావాలి. నేను వచ్చేటప్పటికి ఇల్లు సిద్ధంగా ఉండాలి. అత్యంత సుందరంగా నిర్మించాలి. డబ్బులకేమి కొదువ లేదు.

మామగారు విదేశ పర్యటన ముగించుకొని తిరిగి వచ్చేటప్పటికి అల్లుడు నాసి రకం సామాగ్రిని ఉపయోగించి, నాసిరకం సిమెంటు, కాంక్రీటుతో అటూ ఇటూ చేస్తే పైపై మెరుగులతో నిర్మింపబడింది. ఒక ఇల్లు. ఒక బంగ్లానైతే సిద్ధంగా ఉంచాడు. విమానాశ్రయం నుండి మామగారిని తీసుకొని వచ్చాడు.

ఇల్లు సిద్ధంగా ఉందా?

పూర్తిగా సిద్ధంగా ఉంది. ఇది దాని తాళం చెవి

ఈ రోజు కాదు. నీ భార్యకు అనగా నాకుమార్తెకు రేపు పుట్టినరోజు. రేపు ఆ ఇంటిని చూడడానికి వెళ్దాం

నాకుమార్తె ను కూడా తీసుకురా.

రంగులతో మెరుస్తూ ఉన్న ఆ ఇంటిని చూశారు. మామయ్య చాలా సంతోషించాడు. అల్లుడి వద్ద నుండి తాళం చెవుల గుత్తిని తీసుకొని కుమార్తెవైపుగా చూపిస్తూ ఈ ఇల్లు నా కూతురి పుట్టినరోజు సందర్భంగా నేను ఆమెకు కానుకగా ఇస్తూ ఉన్నాను అని వాటిని తిరిగి అల్లుడికే ఇచ్చేశాడు.

అల్లుడు పశ్చాత్తాప పడసాగాడు అయ్యో! ఇది నాకే లభించేదని తెలిస్తే నేను ఇలాంటి నాసిరకం, చెత్తరకం సామాన్లు వేసేవాడ్ని కాదు. నేను అన్యాయం చేసి నన్ను నేనే మోసగించుకొన్నాను.

ఓ జీవుడా! ఏదైతే చేస్తూ ఇస్తూ ఉన్నావో తిరిగి తిరిగి అదే నీకు లభిస్తూ ఉంటుంది. అందువలన నువ్వు ఇవ్వడంలోను, సేవ చెయ్యడంలోను, ప్రేమను పంచడం లోను, భగవంతుడితో ప్రీతిగా మెలగడం లోను లోభితనాన్ని చూపించకు. నకిలీ భక్తిని ప్రదర్శించకు నువ్వు అసలైన ప్రీతినే ప్రదర్శించు.

ముఝే వేద్ పురాన్ కురాన్ సేక్యా!
ముఝే సత్య కాపాఠ్ పఢాదే కోయీ!
ప్రభు ప్రీతి కా పాఠ్ పఢా దే కాయీ.
ముఝే మందిర్ మస్జిద్ జానా నహీం,
ముఝే ఆత్మ – మందిర్ మే పహుంచా దేకాయీ
అటువంటి గురువు లభిస్తే చాలు

('నాకు వేదపురాణాలతో, ఖురానుతో ఏం పని? సత్యం యొక్క పరమాత్మ యొక్క పాఠాన్ని నాకు ఎవరైనా బోధించండి. గుడికో, మసీదుకో కాదు నన్ను ఆత్మ మందిరానికి చేర్చండి)

కావున సద్గురు ద్వారా ఏది మంచో ఏది చెడో తెలుస్తుంది సద్గురు ద్వారా మనం బ్రహ్మజ్ఞానం పొంది జ్ఞాన స్వరూపుని గూర్చి తెలుసుకుందాం! రండి మహా పురుషులారా నిరంకారీ బాబా హరదేవ్ సింగ్ జీ మహారాజ్ ద్వారా మనం బ్రహ్మజ్ఞానం పొంది సేవ స్మరణ సత్సంగము వలన మన జీవితములను సార్థకం చేసుకుందాము.

# గురుసేవ

**– కాళం రంగారెడ్డి,** నందిపాహడు

గురుదేవా! బంధమేమిటి? మోక్షం ఎలా కలుగుతుంది విద్య అనగానేమి ఏది అవిద్యా ఆత్మ ఏమిటి, పరమాత్మ ఎవరు వీరిరువురికి ఐక్యం ఎలా వౌనగుతుంది దయచేసి చెప్పండి అని గురుదేవునిఅనుకూలనమయాలలో జ్ఞానాన్ని సముపార్జించుకోవాలి ఇదే పరిప్రశ్న

శిష్యుని పరిప్రశ్నలో జిజ్ఞాస కనిపించాలి. జ్ఞానేచ్ఛ అగుపించాలి. ప్రశ్నించడములో అహంకారము తొంగి చూడకూడదు గురువును పరీక్షించాలి అనే దౌర్భాగ్యపు ఆలోచనలు చోటు చేసుకోకూడదు

పరిప్రశ్నలో మరొక విషయాన్ని కూడ గ్రహించాలి శిష్యుడైన వాడు గురువును ప్రశ్నించబోయే ముందు తనను తాను ప్రశ్నించుకుంటూ ఉండటం అలవరుచుకోవాలి. నలిపితేనే పువ్వు వాసన తెలుస్తుంది తనను తాను ప్రశ్నించుకోగలిగినపుడే తన స్థితి ఏమిటి తనకు తెలస్తుంది. తానెక్కడున్నాడో తనకు అర్థమైతే తనకు ఏమి కావాలో గురుదేవుని ప్రశ్నించి తెలసుకొనే అవకాశము సామర్థ్యము కలుగుతాయి. ఇక గురుసేవా:

గురుసేవ అనేది చాలా పవిత్రమైన కార్యము దీనిని చాలా విశాలంగా అర్థం చేసుకోవాలి నిస్వార్థంగా

త్యాగపూరితంగా హృదయ స్పందనలో సాగే సున్నితమైన కార్యము సేవ సృష్టిలో ఎక్కడ చూచిన మౌనంగా సేవ కదుల్తూనే ఉంటుంది. పచ్చని పైరు వెచ్చని ఎండ చల్లని నది దట్టమైన అడవి అన్నీ సేవలు అందిస్తూనే మనుగడను సాగిస్తున్నాయి

సేవలో ఏదో చెప్పలేని కృతజ్ఞాతా భావము నిండుకొని ఉంటుంది. మానవ జీవితం సేవలో మిళితమై వుంది. ఎవరైనా ఎప్పుడైనా ఎక్కడైనా సేవిస్తూనైనా జీవించాలి లేదా సేవింపబడుతూనైన బ్రతకాలి. సేవను మరచి మనుగడను సాగించడం మనిషికి సాధ్యం కాదు.

బాల్యంలో తల్లితండ్రుల లాలనలో పాలనలో పెరిగాము. మన పనులు మనం చేసుకొలేని పరిస్థితులలో అన్నీ తల్లీ తండ్రులే చేసి పెట్టారు ఒక దశలో వారి సేవలను అందుకున్నాం. మరొక దశలో కృతజ్ఞతా భావంతో మాతాపితల సేవలో సంతృప్తి చెందుతాం.

చెట్లకు నీళ్ళు పోసి పెంచుతాము. అవి కృతజ్ఞతతో ఫలపుష్పాదులను సమర్పించి ఋణం తీర్చుకుంటాయి. ఈ ఇచ్చిపుచ్చుకోవడాలన్నీ సేవలే. వాస్తవం చెప్పాలంటే ఈ ప్రపంచమే ఒక ఆదాన ప్రదానశాల అన్నీ సేవలే అంతటా సేవలే సేవ అనేది ఆసుపత్రి లోనే కాదు. అంగడిలోనూ ఉంది అన్నీ సేవలకు ఆధారమైన ఆశ్రయమైన దేహానికి కూడా అనుక్షణం సేవ చేస్తూనే జీవించాలి. దేహము యొక్క ఋణాన్ని దివారాత్రాలు సేవించినా తీర్చుకోలేక పోతున్నాం. ఇక దైవ ఋణాన్ని తీర్చుకోగలమా. దైవ మేమిటో తెలిపి మనమేమిటో అర్థమయ్యేలా బోధించి - బంధాలను తొలగించి జీవితంలో అందాలను పూయించే గురు దేవుని ఋణాన్ని ఎలా తీర్చుకోగలం? గురుఋణము తీరేది కాదు. విద్యాభ్యాసం కాలంలో గురుదేవుని సేవించే బాగ్యం శిష్యులకు లభిస్తుంది. అన్ని సేవలకన్నా అద్భుతమైన సేవ గురుదేవుని సేవించడమే ఇదే శుశ్రూష

గురుదేవునికి ఆశలు వుండవు. వారికి ఆశించడము తెలియదు. వారికి అందించడమే తెలుసు గురువు అందించే జ్ఞానమును శిష్యుడు శ్రద్ధతో గ్రహించడమే నిజమైన సేవ అదే గురువులు శిష్యులనుండి ఆశించేది గురుబోధను శిష్యుడు గ్రహిస్తున్నాడు లేదా అనే విషయాన్ని గుర్తించడానికి శిష్యుని అధ్యవసాయము(నిశ్చయము ఎలా అర్థం చేసుకోవాడానికి గురువకు శిష్యుని సేవ ఆలంబనము అందుచేతనే ముముక్షువులైన శిష్యులు గురు సేవ భాగ్యానికై నిరీక్షిస్తూ ఉంటారు. గురుసేవలోనే తమకు సర్వము ప్రాప్తిస్తుందని భావిస్తూ ఉంటారు అదే వాస్తవము కూడా

**సీ॥గురుపాదంబోజముల్ గొలువ కలుగునే ప్రవిమలవైరాగ్య భాగ్యమహిమ।**

**గురుపాద తీర్థంబు గ్రోలక కలుగునే జ్ఞానవిజ్ఞాన యోగాను భవము।**

**గురు సుప్రసాదంబు గొనకున్న గల్గునే ప్రతి లేని చిత్తోప రతిసుకంబు**

**గురుతత్త్వ యాత్రగాన్గొనకున్న గల్గునే నిరతిశయంచైన పరమపదము।**

**తే॥గీ॥ అట్లు గావున విద్యార్థియైన యోగి వినయ భయ భక్తులెదలోన బెనగొనంగ।**

**నల చతుర్వి శశ్రూష లాచరించి కొనుచు ననిశంబు గురువుల గొలుచు ననఘ। జ్ఞానము జ్ఞాని**

మోక్షమును అభిలషించెవడు ముముక్షువు మోక్షం అనేది జ్ఞాన రూపంలో ఉన్నందున మోక్షమును కాక్షించే ముముక్షువు జిజ్ఞాసువుగా మారుతాడు. జిజ్ఞాసువువైన ముముక్షువే శిష్యుడుగా ఉంటాడు. గురువు చెంత శ్రవణ మనన నిదిధ్యాసనముల ద్వారా తరిస్తాడు ఈ మొత్తము ప్రక్రియలో ప్రధానాంశాలుగా మనం మూడు విషయాలు తెలుసుకున్నాం అవి 1) ప్రణిపాతము 2) పరిప్రశ్న 3) పవిత్రమైన గురుసేవ

***నిరంకారీ మిషన్ విశ్వ సౌభ్రాతృత్వము, వసుదైవ కుంబానికి ప్రతీక***

# గురు దేవుడు గుండెకు హత్తుకున్నారు

- లలితా సుబ్రమణ్యం
వైజాగ్ (సత్సంగ్ భవన్)

విశాఖ పట్నం సత్సంగ్ భవనానికి సద్గురు బాబా హరదేవ్ సింగ్ జీ మహారాజ్ గారు, పరమపూజ్య మాతాజీకారు వారి దర్శన మహాభాగ్యాన్ని కలుగచేయడానికి వచ్చారు. సంత్ మహాత్ములు అందరము కలసి సద్గురువు పాదాల చెంత పువ్వులు ఉంచి ఆశీర్వాదం పొందాము. బాబాజీ లోపలకి వెళ్ళిన తరువాత మతాజీ వచ్చారు. దాసీ చేతిలో పువ్వులు లేవు ఎలా అని ఆలోచిస్తు మెట్టు జారి పడిపోబోయాను. వెంటనే మాతాజీ నా చెయ్యి పట్టుకుని జాగ్రత్త బేటి అన్నారు. చిరునవ్వుతో ప్రశాంతంగా జ్ఞాన కాంతితో ఉన్న అమ్మను చూడగానే ముద్దు పెట్టుకోవా లనిపించింది. వెంటనే ముద్దు పెట్టుకున్నాను. అమ్మ పాదాలు తాకడానికి కూడా అర్హత లేని నాకు సద్గురు కృప వలన ఇంత అదృష్టం కలిగింది. సత్సంగ్ భవన్ అంతా చూసిన తరువాత దాసీఉండే గదిలో సోఫాలో కూర్చున్నారు బాబాజీ నా కళ్ళలోకి చూసి తరువాత మాతాజీని చూసారు. తీరా చూస్తే అమ్మ చెమటలు తుడుచుకుంటున్నారు. ఫ్యాన్ ఉంది కాని గాలి తగలడం లేదు. వెంటనే రెండు పుస్తకాలు తీసుకుని సుబ్రమణ్యం మహాత్ములు దాసీ విసిరాము. భక్తులు అందరూ పాద నమస్కారం చేసుకున్నారు.

దాసీకి జీవితంలో ఎన్నో సమస్యలు అపనిందలు కష్టాలు, కన్నీళ్ళు అందరూ ఉన్నా ఎవ్వరూ లేని అద్వాన్నంగా ఉంది పరిస్థితి. నా అని నమ్మిన వాళ్ళే మోసం చేసారు.

మాతాజీని చూడగానే ఎందుకో తెలియదు. ఒక్కసారిగా అమ్మ వడిలో పడుకొని మాతాజీ మీరు మా అమ్మకదూ అని చిన్న పిల్లలా వెక్కి వెక్కి ఏడుస్తున్నాను. హా బేటి నేను మీ అమ్మ బాబాజీ నీ తండ్రి ఏడవద్దు అని కళ్ళలో నీళ్ళు తుడిచి స్మరణ చెయ్యి అని స్మరణ చేయించారు. దాసీ బాబాజీ మెడలో వెయ్యడానికి వైట్ క్లాత్ తీసుకున్నది. కానీ ఈ ప్రేమలో ఆనందములో మరచిపోయాను. బాబాజీ దాసీ కళ్ళలో చూస్తూ బాబాజీ మెడలో వైట్ క్లాత్ సరిచేసుకుంటున్నారు. ఒక్కసారిగా దాసీకి గుర్తుకు వచ్చింది. అమ్మో మరచిపోయాను అనుకొని వెంటనే సుబ్రమణ్యం మహాత్ములను పిలిచి బాబాజీ మెడలో వైట్ క్లాత్ వేసాము. పిల్లలు ఏం చదువుతున్నారు. బాగ చదివించండి అన్నారు బాబాజీ. దాసీని గుండెకు హత్తుకున్నారు. సంపూర్ణ అవతారవాణి పద సంఖ్య (179) అవతార్ సింగ్ మహారాజ్ గారు వ్రాసారు. అప్పటికి దాసీ పుట్టలేదు. కానీ దాసీ జీవితంలో సాకారరూపంలో నిజం చేసారు. గురు దేవుడు. (179) ఏక్ తూహీ నిరంకార్ యే ప్రాణికి ఈ జగతిలో ఎట్టి సహాయమెవరిది

లేకున్న జీవితనౌక తొణుకుతుంది. తీరం చేరువకాకున్న బంధు బలగము దూరం చేయగ, ఏకాకై మిగిలెవరున్న దుఃఖ సమస్యలు చుట్టు ముట్టగ, దిక్కులు తిరుగుతూ ఎవరున్న తనువు అనేక రోగములు తగిలి, బాధతో భారంగెవరున్న సిరి సంపదలు అడుగంటిపోయి, అందక సహాయమెవరున్న ఉన్నదంతయు ఊడ్చుకుపోయి. దుఃఖ దీనులై ఎవరున్న అందక ఎక్కడ ఎట్టి సహాయం, వస్తు హీనులై ఎవరున్న ఇట్టి ప్రాణి సద్గురు దరికొస్తే గురు దేవుడు గుండెకు హత్తుకొను "అవతారు"ని మాటిది ప్రభువును తను కని, దుఃఖములను తప్పించుకొను.

ఢిల్లీ సమాగంలో అలాగే ప్రాంతాల్లో సమాగంలో శోభాయాత్ర మనం చూస్తుంటాం మహారాజు – మహారాణిలా కనిపిస్తారు వీరికి ఏ సత్కారం చెయ్యలేని నిరుపేదకు ఈ అవకాశం ఇచ్చినందుకు దాసీ జన్మధన్యం అయ్యింది. సద్గురు మనసు, మమతా, ప్రేమ స్వచ్ఛమైనవి సత్యమైనవి వీటికి ధనముతోగాని కులముతో గాని సంబంధం లేదు.

నా జన్మ ధన్యం అయ్యింది గురుదేవా ఇంక ఈ ప్రాణం ఇలా పోయినా సంతోషమే అని ఆనందముతో మనసు తేలికపడింది గుండెలో బాధ పోయింది. మహాత్ముల్లారా సద్గురు దేవుడు చేసినంత కాక పోయినా కొంత వరకైనా కష్టాలలో ఉన్న వాళ్ళకి ఓదార్పునిద్దాము. ఇంటి ఇంటికి ఈ జ్ఞాన జ్యోతి అందేలా సహకరిద్దాము. ఈ ప్రపంచములో అందరూ పిల్లా పాపలతో సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని నిరంకార ప్రభువును ప్రార్థించుదాము నీవే నిరంకార్ నిన్నే శరణంటిని నన్ను క్షమించు అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలతో – మీ దాసీ

**"ప్రతి ఒక్కరు దైవానుభూతిని పొందవచ్చును. కౌడారాక్షసుడు, సజ్జన వంచకుడు వారి ప్రవర్తన చూసి వారు భగవంతునికి ప్రియులవుతారని ఎవరూ వూహించలేదు. వారు అవినీతి మరియు ఏహ్యాజీవితం గడిపారు. అయినప్పటికి సద్గురుని దీవెనల వలన, ఆత్మజ్ఞానం వలన వారి జీవితాలే పరివర్తన చెందాయి."**

*– సద్గురు బాబా హరదేవసింగ్‌జీ*

# భక్తిగీతం

–చిలుక సరితా నిత్యానంద్,
బాలకొండ

## హరిహర రూపా

హరి హర రూపా అవతారరూపా
నిరంకార రూపా ప్రేమ స్వరూపా
ఓ సద్గురుదేవా మా గురు దేవా 2

స్త్రీ పురుష భేదము లెంచక అందరు
కలిసి మెలిసి భాయి, బహను అనుమని అంటివి ॥ అందరు॥ ॥హరి॥
కులం మతం తేడా లేక చిన్న పెద్ద బేద ధనిక
ప్రతి ఒక్కరికి బ్రహ్మజ్ఞానము అవసరమంటివి ॥ప్రతి॥ ॥హరి॥

ఈ కలియుగమందున సాక్షాత్తుగ నీవు
పరమ శివుని బోలి నీ ప్రేమ మాకు
పంచితివయ్యా ॥పరమ॥ ॥హరి॥

పేదల పాలిటి పెన్నిధి నీవై, దీనుల పాలిట
దిక్కువు నీవై దరి జేరిన వారికి
దాతవు నీవై కల్ప తరువు వోలె
ఈ భువిపై వెలసితివయ్య ॥కల్ప॥హరి॥

ఇంతటి గొప్ప గురుదేవుడ వైన నీకు
మేమే మివ్వగల సామాన్యులము
ఓ గురుదేవా సద్గురు దేవా మా గురుదేవా
ఓ హర దేవా మా గురుదేవా ॥ఓ॥ ॥హరి॥
(వరుస స్వతంత్రము)

# భక్తిగీతం

\- నిరంకారీ భక్తుల

## నీవు మిడిసిపడకురా

ఈ మట్టిలో కలిసే మాయ దేహాన్ని చూచుకు మురవకురా
ఎర్ర బుర్రగ వున్నానంటునీవు మిడిసిపడకురా ॥2॥నీవు
మిడిసిపడకురా
ఓ....ఓ....ఓ.... మానవ, ఓ ....ఓ....ఓ... మానవ ॥2॥

నాది నాదని అంటూ భ్రమలోన, నీవు ఉన్నావురోరన్నా
నీది ఎక్కడ వుందో నిజమైన మనసుతో, చెప్పర మాయన్నా ॥2॥
నీవు చెప్పరమాయన్న
నీ ప్రాణమే నీటిలో బుడగ లాంటిది తెలుసుకో ఓరన్నా ॥2॥
అది ఎప్పుడు పోవునో మనకు మాత్రం తెలియదు
మాయన్నా మనకు తెలియదు మాయన్నా
ఓ....ఓ....ఓ....మానవ, ఓ....ఓ....ఓ....మానవ ॥ఈ మట్టి॥

నాఇల్లూ, ఇల్లాలు, పిల్లలు అంటూ ప్రీతిని చూపితివి
ధన ధాన్యము నాకే కావాలంటూ కలలు కంటివీ ॥2॥
నీవు కలలు కంటివీ
అవనిలోనికీ వచ్చినప్పుడేమి తెస్తివి రోరన్నా.... ॥2॥
నీవు పోయేటప్పుడు నీవెంట ఏమిరాదుర మాయన్నా
ఓ...ఓ...ఓ...మానవ, ఓ...ఓ...ఓ... మానవ ॥ఈ మట్టి॥

నిరంకారీ బాబా జ్ఞానం నీవు పొందుము రోరన్నా
సద్గురు చరణాలు తాకి సంతుగనీవు మారుము మాయన్నా ॥2॥
నీవు మారుము మాయన్నా
ఎన్ని నేర్చినా బ్రహ్మజ్ఞానం ఒక్కటి తెలుసుకో... ॥2॥
బ్రహ్మజ్ఞానం తోటి ఈజన్మను ధన్యము చేసుకో జన్మ ధన్యము చేసుకో
ఓ...ఓ...ఓ... మానవ, ఓ...ఓ...ఓ... మానవ ॥ఈమట్టి॥

వార్తావిశేషాలు

# మినీ సంత్‌సమాగం

*- నగరి వెంకటేశ్వరరావు, కాకినాడ*

**సద్గురు బాబా శ్రీ హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ వారి దివ్య ఆశీస్సులతో తేది 15-12-2013 ఆదివారం కాకినాడ డైరీ ఫారం సెంటర్, రాజీవ్‌గృహకల్ప ఏరియాలో మనీ సంత్‌సమాగం ఏర్పాటు చేసి నిర్వహించబడినది.**

సద్గురుబాబా చరణాలను ఆశ్రయించిన తరువాత వారు పొందిన ఆనందమును రాజీవ్ గృహకల్ప ప్రాంతములో వున్న వారంతా పొందాలనే కోరికతో మహాత్ములు, గిరిగారు వరలక్ష్మిగారు (దంపతులు) ఈ మిని సంతు సమాగం ఏర్పాటు చేయబడినది.

ఆరోజు ఉదయం 10 గం॥ ప్రారంభించిన ఈ సత్సంగములో కాకినాడ మరియు పరిసర ప్రాంతాలైన పిఠాపురం, కడప, ద్రాక్షారామ, యానం, బొల్లంగిపేట, అద్దారిపేట, జగన్నాయకుల పాలెం, ప్రాంతాలనుండి సుమారు 400 మంది మహాత్ములు పాల్గొనడం జరిగింది. తాడేపల్లి గూడెం ప్రముఖ పూజ్య కొప్పి శెట్టి వెంకటేశ్వరరావుగారు గురు పీఠాన్ని, స్టేజి సెక్రటరిగా కాకినాడ ముఖి, దాసరి రామకృష్ణగారు నిర్వహించగా, పాల్గొన్న మహాత్ములు వారి ప్రవచనాలను, మరియు గీతాల ద్వారా మండలి సిద్ధాంతాలను మరియు బ్రహ్మజ్ఞానము యొక్క విశిష్టత తెలియ చేయడం జరిగినది.

గురుపీఠం అధిష్టించిన శ్రీ కొప్పిశెట్టి వెంకటేశ్వర రావుగారు వారి ప్రవచనంలో భగవద్గీతలో శ్రీకృష్ణ పరమాత్మ అర్జునుడికి తెలియ జేసిన విషయం, పరమాత్మ అంతటా నిండి యున్నాడు, సృష్టిలోని ప్రతి జీవరాశిలోను నిండియున్నాడు అదేవిషయాన్ని సద్గురుబాబా వారందించే బ్రహ్మజ్ఞానం ద్వారా కలియుగంలో మానవాళికి అందిస్తున్నారు. మానవ జన్మ లభించిన తర్వాత గురుచరణాలను ఆశ్రయించ వలసిన ఆవశ్యకతను తెలియ చేసి బ్రహ్మజ్ఞానం పొంది మోక్షం పొందాలని వివరించడం జరిగినది. మధ్యాహ్నం 1 గం॥ వరకు సత్సంగం అనంతరం 2.30 గం॥వరకు బ్రహ్మ, ప్రసాదం స్వీకరణ జరిగినది.

అనంతరం సుమారు 15 మంది మహాత్ములకు శ్రీ కె. వెంకటేశ్వర రావుగారు బ్రహ్మజ్ఞానాన్ని అందించడం జరిగినది. ఈ కార్యక్రమ విశేషాలను "సాక్షి" మరియు "ఈనాడు" దినపత్రికలవారు కవరేజ్ చేసి మరుసటి రోజున సోమవారం 16వ తేదిన ప్రచురించడం జరిగినది. అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించిన ఈ కార్య క్రమములో వారిసేవలందించిన కాకినాడ మహాత్ములందరికి సద్గురు బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ ఆశీస్సులు ఎల్లవేళలా కలుగాలని ప్రార్థిస్తున్నాను.



# గురుపూజా దివస్ - వేడుకలు

– పి.వి. రావు, వైజాగ్

ది. 23 ఫిబ్రవరి, 2014, ఆదివారం ఉదయం 7 గంటల నుండి 11 గంటల వరుక కె.జి. హెచ్‌లో సంత్ నిరంకారీ మిషన్ యొక్క ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమము మరియు పరిశుభ్రతా కార్యక్రమములు (Plantation of trees and cleanlyness - वृक्षारोपण और सफई अभियान) చేపట్టబడినవి. ఈ సందర్భంగా "పచ్చదినము – పరిశుభ్రత" నినాదముతో అనేక మొక్కలు మూడు వార్డుల సముదాయాల ముందు నాటుటయే గాక ఆయావార్డుల ముందు మరియు పరిసరప్రాంతములు చెత్త ఊడ్చుట మరియు జమచేసిన చెత్తను దూరముగా తరలించుట జరిగినది. ఇదంతా కె.జి. హెచ్ సూపరెంటెండెంటు గారి ఆధ్వర్యంలోని వారి ఆదేశాను సారం జరిగినది.

తదుపరి మధ్యాహ్నం 12 గంటలనుండి 2 గంటలవరకూ గురుద్వారా జంక్షనులోగల "వసంత బాల" స్కూలు ప్రాంగణంలో విశాల సత్సంగత్యము జరిగినది. దీనికి భీమవరం నుంచి ముఖ్య అతిధిగా విచ్చేసిన శ్రీమతి దుర్గమ్మగారు అధ్యక్షత వహించి ప్రసంగించారు.

నిరంకారీమిషన్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతీ యేటా ఫిబ్రవరి 23వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా అనేక శాఖల ఆధ్వర్యంలో సద్గురు బాబా హరదేవసింగ్‌జీ మహారాజు గారి జన్మదిన వేడుకలు "గురుపూజా దివస్" పేరుతో జరుపు కొనుట మరియు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పలు సమాజ సేవా, కార్యక్రమములు ప్రపంచ వ్యాప్తంగా నిర్వహించబడుచున్నాయి. విశాఖలో కూడా ఇదేరోజు ప్రతీసంవత్సరం అటువంటి అనేక కార్యక్రమములు చేయుట గమనార్హము.

ఈ సందర్భంగా నిన్న 1 టౌన్‌లోగల వివేకానంద్ భవనంలో ప్రారంభించిన వృద్ధాశ్రమములో వృద్ధులకు దుప్పట్లు మరియు పండ్లు పంచుట జరిగినది. ఈ రోజు సత్సంగ స్థలమునందు (వసంతబాల స్కూల్ ప్రాంగణం, గురుద్వారాజంక్షన్). అన్నదాన కార్యక్రమము జరిగినది. రాబోవు రెండు మూడు రోజులలో పిల్లలకు పుస్తకములు, యూనిఫారములు పంచుట మరియు నేరెళ్ళ వలసలోగల వృద్ధాశ్రమములో కూడా పండ్లు, దుప్పట్లు మొదలగునవి వృద్ధులకు పంచుట లాంటి అనేక సేవాకార్య క్రమములు ఈ సందర్భంగా జరగబోవు చున్నవి. "దేహో దేవాలయః – జీవో సనాతనః " అని మన ధర్మ గ్రంథము చెప్పినట్లు "మానవసేవయే – మాధవసేవ" అనునినాదమును బలపరుస్తూ మనిషికీ – మనిషికీ మధ్య అగాధం మరియు ద్వేషం పెరిగి పోతున్న నేటి కాలంలో మానవులంతా ఒకటే, ఒకే తండ్రియైన పరమపిత – పరమాత్మ యొక్క సంతానమని నమ్మి వసుధైక కుటుంబం మరియు విశ్వమానవ సౌభ్రాతృత్వాన్ని పునఃస్థాపితం చేయుచూ మానవులందరినీ ప్రేమ, దయ, సహనశీలత్వం అను దివ్యగుణ సంపన్నులను సత్సంగత్యముల ద్వారా, ఆధ్యాత్మిక ప్రసంగాల ద్వారా, బ్రహ్మజ్ఞాన బోధద్వారా కలిసి మెలిసి జీవింపజేయుటయే ధ్యేయంగా నిరంకారీ





మిషన్ సమాజంలో జ్ఞాన వెలుగును జూపుచున్నది. అజ్ఞానమును దూరము చేసి ఒకడే ఐన పరమాత్మ నిరాకారుని అనుభవ పూర్వకంగా తత్వదర్శనం చేసి మానవ లక్ష్యమైన ఇహ–పరాలు సఫలంచేయుటకు తోడ్పడుచున్నది. జనన–మరణ చక్రమునుండి వైదొలగి సామాన్యమానవుడు మహామనిషిగా మారుటకు తోడ్పడు చున్నది.

ఇదేసందేశమును గురుపీఠమునలంకరించిన శ్రీమతి దుర్గమ్మగారు మానవాళికి అందించారు. 84లక్షల జన్మల తర్వాత లభించిన ఈ మానవ జన్మ అమూల్యమైనది. ఈ జన్మలోనే జీవాత్మను పరమాత్మతో అనుసంధానం చేయవలసియున్నది. అలా పరమాత్మ తత్వరూపము నెరిగిన మానవుడు జీవన్ముక్తుడై జీవించగలడు. అందుకు సత్సాంగత్యంద్వారా సద్గురు బాబా హరదేవసింగ్ జీ మహారాజ్‌గారి ద్వారా బ్రహ్మ జ్ఞానం పొంది తరించిన అనేక లక్షల మంది దేశ, విదేశాలలో సద్గురు జన్మదిన వేడుకలు ఈ రోజు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకొనుచున్నారు. ఆనందము ననుభవించు చున్నారు. కనుక విశాఖ జనులంతా ఈవిధమైన భక్తి మర్మమును నెరిగి సత్సాంగత్యంలో భాగస్వాములై వారి వారి జీవితాలను ఉద్ధరించుకుంటూ సమాజ సేవకు తోడ్పడాలని అన్నారు.

ఈ కార్యక్రమములో విశాఖ సంత్‌నిరంకారీ మండలి సంయోజకులు శ్రీ మార్చూరి గోపీ చంద్‌గారు, ప్రేమ్‌గారు, జి. రాము మొదలగు వారితో సహ సుమారు 1000 మంది పాల్గొన్నారు.

# భీమవరంలో గురుపూజా దివస్

*– సాయిప్రసాద్, భీమవరం*




23 ఫిబ్రవరి 2013, ఆదివారం ఉదయం 10 గంటలకు భీమవరం సమీపంలోని 'ఉండి' ప్రాంతంలోగల నిరంకారీ సత్‌సంగ్ భవనంలో గురు పూజాదివస్ వేడుకలు శ్రద్ధ, భక్తి మరియు ఉత్సాహాలతో ప్రారంభమైనవి. ముందుగా సత్‌సంగ్ భవన ప్రాంగణం మరియు పరిసరప్రాంతమును సేవాదళం మరియు భక్తులు కలసి పరిశుభ్రతకు సంబంధించిన అనేక పనులు ఉదయం 7 గంటలనుండి 9 గంటలవరకూ చేయడమైనది. తదుపరి 9 గంటలకు మొక్కలు నాటు కార్యక్రమము మొదలై సుమారు గంటసేపు నిరాటంకముగా జరిగినది. ఉ. 10 గంటలనుండి 10.30 వరకూ సేవాదళము వారిచే గురువందన కార్యక్రమము నిర్వహించి సద్గురువుకు వందనములర్పించడమైనది.

ఉదయం 10.30 గంటల నుండి సత్సాంగత్యము ప్రారంభమై మధ్యాహ్నం 1 గం వరకూ జరిగినది. ఆశ్చర్య కరమైన విషయమేమంటే సత్సంగ భవనం పట్టనంతమంది భక్తులు ఎన్నడూ లేనంతపెద్ద సంఖ్యలో వచ్చుట వలన బయట శామియానాలు వేసి సత్సాంగత్యము జరుపుట గమనార్హం. శామియానా

కూడా సరిపోక పోవడంతో ప్రాంగణంలోని రోడ్డు ప్రక్క కొబ్బరి చెట్ల నీడలో కూడా వందలాది మందికి కుర్చీలు వేసి కూర్చోబెట్టుట విశేషము.

ఈ సత్సాంగత్యమునకు విశాఖపట్నం నుంచి వచ్చిన శ్రీ.పి.వి.రావు గారు అధ్యక్షతవహించిరి. వారి అధ్యక్షోపన్యాసంలో సద్గురు బాబా హరదేవసింగ్‌జీ మహరాజ్ గారి విశిష్టత, ధ్యేయం, వారి కాలంలో సంత్ నిరంకారీ మిషన్ ప్రచారము, మిషను పట్ల వారికున్న అంకిత భావం, 24 ఏప్రిల్ 1980 నుండి ఇప్పటివరకూ సద్గురువు యొక్క నిర్విరామ ప్రచార కల్యాణ యాత్రల వివరములు, వాటి వల్ల విశ్వానికి జరిగిన లాభం, సద్గురువుకు 60 సంవత్సరములు నిండిన సందర్భంగా ఈ మధ్యకాలంలో చోటు చేసుకొన్న అనేక దేశ, విదేశములలో నిర్వహించిన కార్య కలాపాలు, నిరంకారీ ఇంటర్నేషనల్ సంత్‌సమాగము, విశ్వమానవ సౌభ్రాతృత్వం కొరకు నిర్వహించిన అనేక సెమినార్లు, ఏకత్వం కొరకు నిర్వహించిన అనేక రన్‌లు (సామూహిక పరుగులు), రక్తదాన శిబిరాలు, ప్రాకృతిక విపత్తులు సంభవించినపుడు (గుజరాత్ భూకంపం, సునామి, చార్‌ధామ్ విపత్తు మొదలగునవి) నిరంకారీ మిషన్ అందించిన, చేసిన సామాజిక సేవలు గురించి వివరంగా తెలియజేసారు. సద్గురువు తమ గురు భక్తులను సమాజమును ఉద్ధరించుటకొరకు, ఇహమును పరమును సాధింపజేయుటకు మనకోసం జన్మించారని, గురువును మించిన దైవము వేరేలేదని కనుక గురువు చూపించిన మార్గంలో నడచుటకు మించి మనమిచ్చు గురుదక్షణ మరొకటి లేదని అన్నారు. ఈ సత్సంగమునకు ముఖ్యులైన శ్రీ సాయిప్రసాద్‌గారు సంచాలనము చేయగా, శ్రీ ఎమ్. క్రిష్ణంరాజుగారు, మండవ ఆంజనేయులుగారు మొదలగు అనేకమంది ప్రసంగించగా మిగిలిన అనేకమంది భక్తులు వారి గేయముల ద్వారా సద్గురువు గుణ గణాలను పాడి గురు భక్తిని చాటారు.

సత్సాంగత్యము అనంతరము శ్రీ పి.వి. రావుగారు పెద్ద సంఖ్యలో శ్రద్ధతో వచ్చిన వారందరికీ బ్రహ్మజ్ఞానము నందించారు. సంఖ్య అధికంగా వుండుటవలన మైక్ సహాయముతో ఈ కార్యక్రమము జరుగుట విశేషము. బ్రహ్మజ్ఞాన ప్రధానానంతరము మధ్యాహ్నం 2.30 గంటల నుండి డా.శ్రీరామ్, ఎమ్.డి (ఆయుర్వేదం) గారి ద్వారా ఉచిత ఆరోగ్యపరీక్షా కార్యక్రమము జరిగినది.

ది. 24 ఫిబ్రవరి 2014 సోమవారం మధ్యాహ్నం 1.30 నుండి 3 గం. వరకూ ప.గో. జిల్లా "ఆకివీడులో"నూ, సా. 3.30 నుండి 4.30 వరుకు "సిద్దా పురం"లోనూ రాత్రి 6.30 నుండి 8 గంటలకు సేవాదళ్ సంచాలకులు శ్రీ నరసింహరాజు గారి గృహమునందు, అదేరోజు ఉదయా 1 టౌన్‌లోనూ ఒకేరోజు శ్రీ పి.వి.రావుగారి అధ్యక్షతన 4 సత్సాంగత్యములు జరిగినవి.

23న జరిగిన గురుపూజాదివస్ కార్యక్రమములన్నీ మీడియా వారు (టి.వి. మరియు వార్తా పత్రికలు) కవరేజి చేసిరి.

---

## కాకినాడలో విశేష సత్సంగము

**– పి.వి. రావు, వైజాగ్**

తేది: 29-12-2013 ఆదివారంసా॥ 4.00 గం॥ నుండి 7.00ల వరకూ కళావాహిని ఆడిటోరియంలో ధనుర్మాస ప్రత్యేక సత్సంగము జరిగినది. ప్రతీ సంవత్సరం ధనుర్మాసమును పురస్కరించుకొని కాకినాడలోని ఈ సంస్థవారు నెలరోజుల పాటు వివిధ ఆధ్యాత్మిక సంస్థలవారికి ఒక్కొక్క సంస్థకూ ఒక్కొక్క రోజు చొప్పున కళ్యాణ మండపమును కేటాయించి తద్వారా ఆయా ఆధ్యాత్మిక సంస్థల యొక్క ప్రజా సేవలు / సమాజిక సేవలు మరియు ఆయా సంస్థల యొక్క ప్రాముఖ్యతను అన్నిసంస్థల వారికి అవగాహన కలిగించుట దీని ముఖ్యోద్దేశము.

ఈ సత్సాంగత్యమునకు విశాఖ పట్నం నుంచి శ్రీ పి.వి.రావుగారిని ముఖ్యులు శ్రీ దాసరి రామకృష్ణ గారు ఆహ్వానించగా వచ్చి అధ్యక్షత వహించుట జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుచూ సంత్ నిరంకారీ మిషన్ ఒక విశ్వ వ్యాప్తమైన ఆధ్యాత్మిక సంస్థ. ఇది ఒక ప్రత్యేకమైన మతమేమీ కాదు. ఆధ్యాత్మిక విచార ధార మాత్రమే. ఇది ఒక ప్రత్యేకమైన జీవన విధానము మాత్రమేనని, వసుదైక కుటుంబము, విశ్వమానవ సౌభ్రాతృతమే దీని లక్ష్యమని, ఒకడేఐన ప్రభువు, పరమపిత పరమాత్ముడైన నిరాకారుని తత్వరూపముగా తెలుసుకొని, బ్రహ్మజ్ఞాన ప్రాప్తి ద్వారా ఏకేశ్వరుని ఆరాధిస్తూ జీవన్ముక్తులై జీవింపజేయువిధానము నిరాకార పరమాత్మ యొక్క బ్రహ్మజ్ఞానం ద్వారా పొందుట వలన జీవాత్మరూపంలో పరమాత్ముడు అందరిలోనూ వున్నాడనే జ్ఞానముతో నిజమైన ప్రేమతో ఒకరినొకరు గౌరవ సత్కారములతో జీవించుటే గాక విశ్వ శాంతినిపెంపొందించుటకు స్థాపనకు ఈ జీవన విధాన మెంతగానో తోడ్పడగలదని ధృవీకరించబడినదని భోదించారు.

నిరంకారీ మిషన్ ఆదినుంచీ అనేక సమాజసేవా కార్యక్రమములు దేశవ్యాప్తంగా నిర్వహించుచున్నదని, 1977లో వచ్చిన ప్రకృతి వైపరీత్యం మచిలీపట్నంను ముంచెత్తినపుడు నిరంకారీ మిషన్ యొక్క సేవాదళము హైదరాబాదు నుంచి వచ్చి మచిలీపట్నం మరియు పరిసర ప్రాంతాల్లో స్థావరం ఏర్పరచుకొని సుమారు నెలరోజులపాటు తమ విశేష సేవలందించింది. గుజరాత్ లోని భుజ్, జామేనగర్ పట్టణాల్లో భూకంప బాధితులకు నూతన గృహ సముదాయమును కట్టించుట మరియు అప్పటి గుజరాత్ ముఖ్యమంత్రికి 32 లక్షల చెక్ ఆర్థిక సహాయమందించుటతో పాటు సుమారు 3 నెలలు సేవాదళము పలు అవసరమైన సేవలందించి ప్రశంసలు పొందినది. 2004 లోని సునామి బాధితులకు అండమాన్‌లోని పోర్ట్ బ్లేయరులోగల సంత్ నిరంకారీ సత్సంగభవము సుమారు 600 మందికి పునరావాస కేంద్రమైనది, ఈ కాలములో వారికి తిండి, బట్ట, వైద్య సౌకర్యములు అందించి అక్కడిప్రభుత్వ ప్రశంసలు పొందినది. ఈ మద్య కాలంలో గత సంవత్సరం జూన్, జూలై నెలలో చార్‌ధామ్ (ఉత్తరాఖండ్)లో జరిగిన జల ప్రళయమునకు సంబంధించి బాధితులకు తిండి, బట్టలు మంచి నీరు, అల్పాహారములు అందించుటే గాక సుమారు 20 లక్షల రూపాయిలు విరాళముగా ఇచ్చి, అక్కడి ముఖ్యమంత్రి ప్రశంసలు చూరకొనినది. కనుకనే భారత ప్రభుత్వం దీనిని, దీని ద్వారా సంత్ నిరంకారీ చారిటబుల్ ఫౌండేషను యొక్క సేవలకు సంతృప్తిచెంది ఈ సేవలో జమ చేయు ఫండ్‌కు కూడా ఇచ్చుట జరుగుచున్నది. రైల్వే ద్వారా వార్షిక సంత్ సమాగము జరుగునపుడు ఢిల్లీ వచ్చు భక్తులందరికీ 50% శాతం రైల్వే టికెట్ కమిషన్ ఇచ్చుట గమనార్హము కనుక ఇటువంటి సంస్థలో అందరూ సభ్యులుగా చేరి తద్వారాసూక్ష్మంలో మోక్షాన్ని పొంది, ఇహపరాలను సాధించాలనీ, నిజమైన ఆధ్యాత్మికులు కావాలని తద్వారా దేశ ఏకత్వాన్ని, ప్రపంచ ఏకత్వాన్నీ కాపాడాలని కోరారు.

ఇంత సులువైన భక్తి విధానాన్ని అందించి ఆచరింపజేయు నిరంకారీ బాబా హరదేవ్‌సింగ్‌జీ మహారాజ్ గారు సాకారరూపంలో ఉన్న నిరంకారపరమాత్ముడని, ధర్మాన్ని పునః స్థాపించుటకు ఈ యుగంలో అవతరించారని ఆయన మార్గదర్శకము అభినందనీయమని కొనియాడారు. లోకంలోని ప్రతీ ఒక్కరూ బ్రహ్మజ్ఞానమును సత్సంగము ద్వారా పొంది నామధన సంపన్నులై దేనికీ లోటు లేకుండా జీవించి తరించాలని అన్నారు.



# పెద ఉప్పళం గ్రామంలో మినీ సమాగము

**- పి.వి. రావు, వైజాగ్**

తేది 29 డిశెంబరు 2014 ఆదివారం 1 గం. వరకూ విశాఖ జిల్లా, వమ్మవరం శాఖ వారు బంగాళాఖాతం తీరాన వున్న పెద్ద ఉప్పళం గ్రామంలో విశాల మినీ సంత సమాగం నిర్వహించారు. దీనికి జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన కశింకోట, వడ్డాది, చిన అప్పన్న పాలెం, అనకాపల్లి, పాచిలవాని పాలెం పెనుగొల్లు, ధర్మవరం, ఎస్.రాయవరం, సోముచేవ పల్లి సత్సంగాలతో పాటు విశాఖనగరానికి చెందిన సుమారు 700 మంది వమ్మవరం భక్తులు ఈ సత్సాంగత్యంలో హాజరయ్యారు.

మెడికల్ క్యాంప్ (ఆరోగ్య శిబిరం) ఏర్పాటు చేసి పెద్ద సంఖ్యలో అక్కడ మినీ సమాగమునకు వచ్చిన భక్తులను పరీక్షచేసి ఉచితంగా మందులు ఇచ్చుట కూడా జరిగినది. దీనికి అనుభవజ్ఞులైన డాక్టర్లు విశాఖ నుండి వచ్చి ఉత్సాహంగా ఆరోగ్య శిబిరంలో పాల్గొన్నారు.

ఈ మినీ సంత్ సమాగమునకు అధ్యక్షత తాడేపల్లి గూడెం సంయోజకులు శ్రీ కొప్పిశెట్టి వెంకటేశ్వరావుగారు అధ్యక్షత వహించారు. వారు శ్రీమద్భగవద్గీత, ఉపనిషత్తులు ఆధారంగా మానవజన్మ లక్ష్యం, బ్రహ్మజ్ఞానం యొక్క విశిష్టత గురించి ఉదాహరణములతో సహా వివరించారు. భక్తి యొక్క మర్మాన్ని సద్గురు బాబా హరదేవసింగ్ జీ మహారాజ్ గారు సులువుగా సమభావంతో యావత్ మానవాళికీ అందించి తరింప జేయుచున్నారని కొనియాడారు. ప్రతీ ఒక్కరూ ఈ నామధనాన్ని పొంది నిజమైన ధనికులుగా మారాలని, జనన మరణ చక్రం నుంచి వైదొలగి మోక్షాన్ని, ముక్తిని పొందాలని, దీని నార్జించుటకు మానవుడుగా పుట్టుటయే ఒక అర్హతయనే సందేశాన్నిచ్చారు.

విశాఖనుంచి వచ్చిన శ్రీపి.వి. రావుగారు, సత్యనారాయణరాజుగారు, డి.బి.ఎ.రాజుగారు, బి.వెంకటరావుగారు మరియు అనకాపల్లి క్రిష్ణంరాజు గారు మొదలగు అనేక మంది వక్తలు ఈ మినీ సమాగంలో ప్రసంగించారు. సేవాదళ క్షేత్రీయ సంచాలకులు డి.ఎ.ఆర్ రాజు, మరియు వమ్మవరం పి. సత్యవతిగారు, కళింకుంట కె. దేవిగారు కూడా ప్రసంగించారు సత్సంగ సంధాన కర్త (పెద ఉప్పళం) శ్రీరమణ మాస్టారు తమ ధన్యవాద ప్రసంగంలో మారుమూల నున్న తమ గ్రామాలలో, అదీ తమ కొబ్బరితోటను వేదికగా చేసుకొని ఇటువంటి మహత్తర కార్యక్రమము ఉచిత చికిత్సా శిబిరం లాంటి సమాజసేవ, లఘు సంత్ సమాగము వంటి మహత్తర ఆధ్యాత్మిక కార్యక్రమము నిర్వహించుట తనకు గర్వంగా వున్నదని, ఇటువంటి కార్యక్రమాలు తరచూ నిర్వహించాలని సద్గురు చరణాలలో ఆశాభావంతో కూడిన కోరిక కోరుచూ ధన్యవాదాలర్పించారు.



Registered with Registerer, Newspaper for India
RNI No. AP TEL/459/1999

**APRIL 2014**
Hyd. Postel Regd. No. L11/RNP/HD 951/2012-14




A scene of Bhakti Parv Samagam held in Samagam Ground, Delhi in the august presence of Satguru Babaji, Nirankari Rajmataji and Pujiya Mataji




A scene of inauguration of Ground Sewa of 47th Annual Maharashtra Nirankari Sant Samagam, Mumbai



A sea of humanity emerged in Yamuna Nagar (Haryana) to seek blessings of Satguru Babaji

**Posted at Hyderabad. Prescribed dates 7th & 8th**
**Dates of Publication : 27th & 28th**
**Advance Month**